VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, UK, USA, New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI
QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 354, పేజీలు - 08

ఆదివారం, మే 18, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**- ఆడబిడ్డలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తారు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 1971 లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు, ఇండియా- చైనా యుద్ధం జరిగినపుడు అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని, దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వీ హబ్ ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.

### లాభాల బాటలో ఆర్టీసీ

దేశానికి మహిళలు ఆదర్శం. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. మహాలక్ష్మీ స్కీమ్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు సోనియాగాంధీ నజరానా అందించారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల యునిఫాం కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక

2లో..

## దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం

**- జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద స్థావరాలపై దాడికి ముందు పాకిస్థాన్‌కు సమాచారం అందించడం నేరమని ఆయన ఆరోపించారు. ఈ చర్యకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఈ చర్య గురించి తెలియజేసిందని బహిరంగంగా అంగీకరించారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత వైమానిక దళం ఎన్ని విమానాలను నష్టపోయిందో అని ఆయన నిలదీశారు. "మన దాడి ప్రారంభంలోనే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం ఒక నేరం. కేంద్ర ప్రభుత్వం అలా చేసిందని విదేశాంగ మంత్రి బహిరంగంగానే ఒప్పుకున్నారు. దీనికి ఎవరు అధికారం ఇచ్చారు? దీని ఫలితంగా మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రశ్నించారు. ఈ పోస్టుతో పాటు,

2లో..

## నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

**- జోస్యం చెప్పిన బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హరీష్ సహకారంతో బీఆర్ఎస్‌లో చీలిక తెచ్చి ప్రతిపక్ష నేతగా కేసిఆర్ స్థానంలో హరీష్ ను నియమించడం, ఇటు శాసనమండలిలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో చీలిక తెచ్చి మధుసూదనా చారి స్థానంలో కవితను ప్రతిపక్ష నేతను చేయడం అనే వ్యూహాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ లో తాము కేటిఆర్ చేతిలో పడుతున్న అవమానాలకు కౌంటర్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డితో హరీష్, కవిత చేతులు కలుపుతున్నారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ లో కీలక నేతల మధ్య రాజకీయ విభేదాలు కొద్ది రోజులుగా కొనసాగుతున్నాయే తప్ప కొలిక్కి రావడం లేదని రజతోత్సవ సభ నిర్వహణలో పెత్తనమంతా తండ్రీ, కొడుకులదే కావడం, కూతురు, మేనల్లుడు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారన్నారు. కేసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అనారోగ్యంతో పాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. రజతోత్సవ సభలో మాట్లాడారే తప్ప అంత చురుగ్గా లేరు. పార్టీ నిర్వహణ బాధ్యతలను వర్కింగ్ ప్రసిడెంటు అయిన కేటిఆర్ చూస్తున్నారు. స్వయంగా కేసిఆరే పార్టీ నేతలకు కేటిఆర్ ను కలవండని చెప్తున్నారు. కవిత, హరీష్ రావులను పట్టించుకోవడం లేదని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

2లో..

## మహిళల ఫ్రీ బస్సుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

- **ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**
- **కర్నూలు జిల్లా పాణ్యంలో సీఎం చంద్రబాబు వెల్లడి**
- **ఈ నిర్ణయం మహిళా సాధికారతకు, ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని వెల్లడి**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఉచిత బస్సు పథకాన్ని ఏపీలో ఆగస్టు పదిహేనో తేదీన ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. సి క్యాంప్ రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం పాల్గొని రైతులు, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అక్కడ ప్రసగించారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు పథకంపై స్పందించారు. ఆగస్టు పదిహేనో తేదీ నుంచి అమలు చేస్తామన్నారు.

**- ఎన్నికల హామీల్లో కీలకమైనది ఉచిత బస్సు**

ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ఇచ్చిన వాటిలో ఉచిత బస్సు హామీ కీలకమైనది. ఒక్కో హామీని అమలు చేసుకుంటూ వస్తున్న ప్రభుత్వం జూన్ లో అమ్మకు వందనం , అన్నదాత సుఖీభవ

2లో..

## దేశంలోనే తొలిసారి..
## అమరావతిలోనే

**- ఏపీ సర్కార్ గొప్ప నిర్ణయం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్ వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతిని చేపడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ

2లో..

## ఆదాయం పెంచే మార్గాలు చెప్పండి

**- నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీతో రేవంత్ భేటీ**

- తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన
- బోర్డులో చేరాలని బెనర్జీకి ఆహ్వానం, ఆయన అంగీకారం
- ఫ్యూచర్ సిటీలో కళలు, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని బెనర్జీ సూచన
- చేతివృత్తుల వారి కోసం ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయాలని సలహా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై చర్చించారు. బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల

2లో..

## జూన్ లోనే మంత్రివర్గ విస్తరణ

**- టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కీలక కామెంట్స్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై గత కొన్నిరోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది మంత్రులుగా కొనసాగుతుండగా ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆశావాహులు మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి రేసులో ముందున్నారు. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణపై పలు ధపాలుగా ఏఐసీసీ పెద్దలతో రేవంత్ రెడ్డి, టీపీసీసీ, సీనియర్ మంత్రులు చర్చలు జరిపారు. ఉగాది తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని భావించినా సాధ్య కాలేదు.ఈ నేపథ్యంలో తాజాగా మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. ఈ నెలాఖరుకు లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చునని అన్నారు. ఇది దాదాపు ఫైనల్ అని చెప్పారు. ఆశావహులు ఎక్కువ మంది ఉన్నారని ఖాళీలు ఏమో తక్కువగా ఉన్నాయని అన్నారు. తాము కేవలం సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తామని తుది నిర్ణయం తీసుకోవాల్సింది హైకమాండ్, సీఎం అని తెలిపారు. తాము కూడా వీలైనంత త్వరగా మంత్రివర్గ విస్తరణ కావాలని కోరుకుంటున్నట్లు మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ వెల్లడించారు.వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రాజకీయాల నుంచి కనుమరుగవడం ఖాయమని టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గులాబీ పార్టీ నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కవిత, కేటీఆర్, హరీష్ రావుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్‌కు ప్రజా సమస్యలపై ఏ మాత్రం శ్రద్ధ లేదని, ఆ పార్టీ నేతలంతా అలాగే ఉన్నారని ఆయన విమర్శించారు.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను కొందరు కావాలనే వక్రీకరిస్తూ

2లో..

## పాక్‌పై దౌత్య యుద్ధానికి తెరతీసిన భారత్

**- 7 ఎంపీల టీమ్స్ ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉగ్రవాదంపై భారతదేశం పోరాటం మరింత ఉధృతం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా భారతదేశం నుండి ఏడు ప్రతినిధి బృందాలను కేంద్రం నియమించింది. వీరు ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న జీరో టోలరెన్స్ విధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పనున్నారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటంపై కేంద్రం నియమించిన ప్రతినిధులు ఈ నెలాఖరులో యూఎన్ భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామిగా దేశాలలో పర్యటించనున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు సహకరించాలని, ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు కోరనున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న సహించేది లేదన్న భారత్ నిర్ణయాన్ని స్వాగతించాలని ఎంపీల బృందం పలు దేశాల ప్రతినిధులను కోరనుంది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం ఏకాభిప్రాయం, సమైక్యతను అఖిలపక్ష ఎంపీ ప్రతినిధులు విదేశాలకు వెళ్లి భారత్ స్టాండ్‌ను చాటిచెప్పనున్నారు. విదేశాలలో భారత్ అభిప్రాయాన్ని తెలిపేందుకు ఇతర పార్టీల ఎంపీలతో కమిటీలు వేయడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అయితే, గతంలో 1994లో ప్రధాని పీవీ నరసింహారావు ఐక్యరాజ్యసమితికి పంపిన ప్రతినిధుల బృందానికి విపక్షనేత ఏబీ వాజ్‌పేయి నాయకత్వం వహించారు. విపక్ష పార్టీకి చెందిన నేత అయినా, భారత్ గళాన్ని వినిపించడానికి కేంద్రం తరపున విదేశాలకు వెళ్లిన తొలి నేతగా వాజ్‌పేయి నిలిచారు. పలు పార్టీల పార్లమెంటు సభ్యులు, ప్రముఖ రాజకీయ నేతలు,

2లో..

## జయహో ఆపరేషన్ సింధూర్

- **ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీ**
- **పాల్గొన్న కిషన్‌రెడ్డి, వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని, మన సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఫోరం ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ ఎంపీలు డీకే అరుణ,

2లో..

## నిర్మాణ వ్యర్థాలు చెరువుల్లో వేస్తే కఠిన చర్యలు

- **రియల్టర్లు, బిల్డర్లకు హైడ్రా కమిషనర్ హెచ్చరిక**
- **శిఖం భూమిలో అయినా సడలింపు లేదని స్పష్టీకరణ**
- **ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్ కేటాయింపు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తప్పవని 'హైడ్రా' స్పష్టం చేసింది. చెరువుల పరిరక్షణ విషయంలో ఉపేక్షించేది లేదని, నిరంతర నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తేల్చిచెప్పింది.

2లో..

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల

# నోటిఫికేషన్ విడుదల

**- తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్: రఘునాథ్**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల,బోయినిపల్లిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపాల్ రఘునాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 2025, మే 5 నుండి మే 20 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని,ఎంపికైన అభ్యర్థుల జాబితా మే 26, 2025న నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని, సర్టిఫికెట్ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ మే 27 నుండి 31 మధ్య పూర్తవుతుందన్నారు.

### ప్రవేశాల ఎంపిక విధానం

ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల మెరిట్ ఆధారంగా...! రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఆధారంగా ఉంటుంది.

**ఎంపికైన విద్యార్థులకు అందే సదుపాయాలు:** ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, ఈఏపిసెట్/నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, ఐటీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, బ్యూటీ, వెల్‌నెస్ రంగాల్లో వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, వివిధ సహ–పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలున్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘునాథ్ పేర్కొన్నారు.

# గోపాల్ పూర్ లో రూ. 75 లక్షలు నిధులు గోల్ మాల్

**- బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం గోపాల్ పూర్ గ్రామపంచాయతీకి సంబంధించి 2019 నుండి 2023 వరకు సుమారు రూ. 75 లక్షల అవినీతి జరిగిందని అట్టి అవినీతిపైన గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని దానికి అధికారులు స్పందించి గత సంవత్సరాల కాలంలో పనిచేసిన నలుగురు కార్యదర్శులలో కేవలం ప్రవీణ్ కుమార్ కార్యదర్శి పైన చర్యలు తీసుకున్నారని మిగతా ముగ్గురు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు సదయ్య, భాగ్యలక్ష్మి, సతీష్, శ్రీనివాస్ లు అధికార దుర్వినియోగం పాల్పడిన వారిలో ఉన్నారని వీరందరి పైన పంచాయతీరాజ్ ఆక్ట్ 2018 అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవినీతికి పాల్పడిన వారి నుండి నిధులు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మలేషియాలో బంగారు పతకం సాధించిన సుహాసినినీ సన్మానించిన గోటికారి కిషన్ .జి




మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మలేషియాలో కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన. మెట్టు హాసినికి మాస్టర్ కావేటి సమ్మయ్య ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోటికారి కిషన్, భండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు,పర్షవేన మోహన్, అజీమ్ ఖాన్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దొన గొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం, వంగల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- రామన్నపేటలో బోరు బావికి భూమిపూజ**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, రామన్నపేట గ్రామంలో తాగునీటి కొరతను ఎదుర్కొంటున్న గ్రామస్తులకు శుభవార్త. తాగునీటి సమస్యపై ఇటీవల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యాన్ని గ్రామస్తులు కలిసి సమస్యను వివరించగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లోనే బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు శనివారం రామన్నపేట గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,బోరు బావి వద్ద భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే స్పందనపై హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోటి మంది మహిళలని

# కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ ను కేటాయించాం.

**16 లక్షల కోట్లు తీసుకుని ఎగ్గొట్టారు..**

ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలి. మీకు ప్రోత్సాహం అందిస్త దేశంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. మా ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని' రేవంత్ రెడ్డి అన్నారు.

## దాడి గురించి పాకిస్థాన్‌కు

# ముందే సమాచారం ఇవ్వడం నేరం

జైశంకర్‌కు సంబంధించిన ఒక పాత వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఆ వీడియోలో జైశంకర్, "ఆపరేషన్ ప్రారంభంలోనే మేం పాకిస్థాన్‌కు ఒక సందేశం పంపాం, 'మేము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నాం, మీ సైన్యంపై కాదు' అని చెప్పాం. కాబట్టి ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండే అవకాశం సైన్యానికి ఉంది. వాళ్లు ఆ మంచి సూచనను పట్టించుకోలేదు" అని చెప్పినట్లుగా ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత్ పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చిందని జైశంకర్ చెప్పారన్న వాదనలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తోసిపుచ్చింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టులో, మంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన మాటలను తప్పుగా ఉటంకిస్తున్నారని స్పష్టం చేసింది.

# నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

బీఆర్ఎస్ లో పెత్తనమంతా కేటీఆర్ దే అనే సంకేతాలను కేసిఆర్ తమ పార్టీ క్యాడరుకు ఇచ్చినట్లయింది. ఇలా అయితే పార్టీలో తమ పరిస్థితి ఏంటి అని హరీష్ రావు, కవితలు ఇద్దరూ కేసిఆర్ ను అడిగారట. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయని కవిత, హరీశ్ రావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మీడియాలోకథనాలు వచ్చాయన్నారు. బీఆర్ఎస్ లో తనకు సరైన గుర్తింపు, గౌరవం దక్కడం లేదనేది ఎమ్మెల్సీ కవిత ఆరోపణ. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం, మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలనే డిమాండుతో బీసీలను చేరదీసేలా ఎమ్మెల్సీ కవిత చేపట్టిన కార్యక్రమాలకు బీఆర్ఎస్ నుండి ఆమె ఆశించిన విధంగా మద్దతు రాలేదు. సామాజిక తెలంగాణ సాధన, మహిళా సమానత వంటి అంశాల్లో బీఆర్ఎస్ సర్కార్ విఫలమైందంటూ కవిత మాట్లడడం వ్యూహాత్మకమేనన్నారు.కేసిఆర్ పదేళ్ల పాలనలో అవినీతి ద్వారా జమ చేసిన వేలకోట్ల సొమ్మును తన కుమారుడు కేటిఆర్ కే ఇస్తున్నారని, పదవులు, డబ్బులు అన్నీ ఆయనకే ఇవ్వడంతో కవిత తిరుగుబాటు జెండా ఎగరవేస్తున్నారని ఏలేటి చెప్పుకొచ్చారు. తన మీద కుట్రలు ఎవరు చేస్తున్నారో తెలుసని, ఆర్నెళ్లు జైల్లో ఉన్న తనను ఇంకా కష్టపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ పెద్దలు ఖండించాలని, నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తానని కవిత ఒక రేంజ్ లో మాట్లాడారు. కవిత మాటలను బట్టి ఆమెకు బీఆర్ఎస్ తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని, పార్టీలో ఇబ్బందిపడుతున్నట్టు స్పష్టమవుతోందన్నారు. తన సొంత పార్టీ బీఆర్ఎస్ పై కవిత అసంతృప్తి వ్యక్తం చేసిన మరుసటి రోజే అంటే మే 13న హరీష్ రావు తెలంగాణ భవనులోనే మీడియా సమావేశంలో బీఆర్ఎస్ అధ్యక్ష బాధ్యతలు కేటీఆర్ కు అప్పగించినా తనకు అభ్యంతరం లేదని ప్రకటించారు. కవిత చేసిన కామెంట్సుతో బీఆర్ఎస్ క్యాడరులో గందరగోళం నెలకొంటోందని గ్రహించిన కేసిఆర్, దానిని తగ్గించాలనే ఆలోచనతో, కవిత మాదిరిగా హరీష్ అసంతృప్తిగా లేదని బయటి ప్రపంచానికి చెప్పేందుకే హరీష్ రావుతో ఆ స్టేట్ మెంట్ ఇప్పించారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ శాసనసభాపక్షం చీలుతుందనే భయం కేటీఆర్ ను వెంటాడుతోంది. హరీష్ ను కాదని తాను ప్రతిపక్ష నేత పదవి తీసుకుంటే బీఆర్ఎస్‌లో చీలిక వస్తుందేమో అనే ఆందోళన కేటిఆర్ ను వెంటాడుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడి పది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పంచన చేరారు. ఇపుడు హరీష్ వెంట 13 మంది కవిత వెంట నలుగురు మొత్తం 17 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, కాంగ్రెసులో చేరిన వారిని కూడా కలుపుకుంటే వీరంతా కలిసి 27 మంది ఎమ్మెల్యేలు ఉంటారు. ఇపుడు కాంగ్రెస్ సర్కారు సహకారంతో హరీష్ రావు బీఆర్ఎస్‌ని చీల్చి ప్రతిపక్ష నేత అవుతారనేది పొలిటికల్ టాక్. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కూడా పూర్తిగా సహకరిస్తారని అది ఒప్పందమని ఏలేటి అంటున్నారు. కౌన్సిల్ లో బీఆర్ఎస్ కు 25 మంది సభ్యులున్నారు. వీరిలో మూడింట రెండు వంతుల ఫార్ములా ప్రకారం ఎమ్మెల్సీ కవిత శిబిరానికి 17 మంది సభ్యులు అవసరం. ఆ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో 17 మంది మద్దతు కవితకు దక్కే ఛాన్స్ ఉందని అంటున్నారు. మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కాంగ్రెస్ నాయకుల మీద అక్రమంగా పెట్టిన కేసును కొట్టివేసిన కోర్టు.



మంథని ( ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 2017 లో పెద్దపెల్లి జిల్లా రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రజలు, రైతుల పక్షాన పరిహారం కోసం పోరాడిన సందర్భంగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా బసంత్ నగర్ పోలీసు స్టేషన్ లో పెట్టిన అక్రమ కేసులో విచారణలో భాగంగా ఈ రోజు నాంపల్లి కోర్టులో విచారణ జరిపిన అనంతరం కేసును కొట్టివేయడం జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ తీర్పుతో రాజ్యాంగ, న్యాయ వ్యవస్థలపై నమ్మకం బలపడిందని చెప్పారు. అప్పట్లో అన్నదాతలకు మద్దతుగా నిరసన చేసినందుకు 12 మందిపై అక్రమ కేసులు నమోదు చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఈ రోజు కోర్టులో ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,టి జి ఇఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచె, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు తిరుపతి యాదవ్, చొప్పరి సదానందం, ఇనుముల సతీష్, ఉప్పట్ల శ్రీనివాస్, ఈర్ల కోంరయ్య, పోలు శివ, సెగ్గ%శీ% రాజేష్, పోతర వేన క్రాంతికుమార్ లు హాజరైనారు.

## జీలుగా విత్తనాలు అందుబాటులో



మంథని( ప్రశ్న న్యూస్) మంథని రైతు సేవా కేంద్రాలలో పచ్చి రొట్టె జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచకులు అంజనీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30 కిలోల జీలుగా విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని, కిలో జీలుగులు మొత్తం 142.5 రూపాయలు, ప్రభుత్వం 50% సబ్సిడీ పోను 71.25 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. 30 కిలోల బస్తాకు 2,137.50 రూపాయల అని, రెండున్నర ఎకరాలకు 30 కిలోల బస్తా సరిపోతుందని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ అధికారిని సంప్రదించగలరని ఆమె సూచించారు.

# మహిళల ఫ్రీ బస్సుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

పథకాలను అమలు చేయాలని నిర్ణయించారు. ఆగస్టు పదిహేను నుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉచిత బస్సును ప్రారంభిస్తారు. ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

**- కొత్త బస్సులు కొనుగోలు చేసి పథకం అమలు**

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తోంది. కర్ణాటకలో ఢిల్లీలోనూ అమల్లో ఉంది. అన్నిచోట్లా పథకం అమలును ఏపీ అధికారులు పరిశీలించారు. తెలంగాణలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజునే.. ఉచిత బస్సును అమలు చేస్తున్నారు. అయితే హడావుడిగా ప్రకటించడం వల్ల నిర్వహణ పరమైన సమస్యలు వచ్చాయి. సరైన బస్సులు లేకపోవడం కూడా సమస్యగా మారింది. ఇలాంటి సమస్యలన్నింటినీ అధ్యయనం చేసిన ప్రభుత్వం వెయ్యి కొత్త బస్సుల్ని కొనుగోలు చేసి కొత్త సిబ్బందిని నియమించుకుని పథకాన్ని అమలు చేయాలనుకుంటోంది. అందుకే ఆలస్యం అయినట్లుగా తెలుస్తోంది.

**- పేద, మధ్యతరగతి వర్గాల ఎదురు చూపులు**

పథకం ప్రారంభించిన మొదట్లో మహిళలు ఎక్కువగా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. అలాగే అవసరమైన వారు మాత్రమే ప్రయాణించేలా చూడాలన్న సూచనలు కూడా ఉన్నాయి. ఈ పథకం అమలు అయితే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లకు కూలీలకు ఎంతో కొంత ఆదాయ మిగులు ఉంటుందన్న అభిప్రాయం ఉంది. అందుకే పేద, మధ్యతరగతి ఆదాయవర్గాలు ఈ పథకం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచింది. అలాగే అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. పలు రకాల పథకాలను పునఃప్రారంభించింది.

# పాక్‌పై దౌత్య యుద్ధానికి తెరతీసిన భారత్

విశిష్ట దౌత్యవేత్తలు ప్రతి ప్రతినిధి బృందంలో ఉంటారు. కేంద్రం తాజాగా ఏర్పాటు చేసిన ప్రతినిధి బృందాలకు నాయకత్వం వహించేది వీరే.

1) శశి థరూర్, కాంగ్రెస్ 2) రవిశంకర్ ప్రసాద్, బీజేపీ 3) సంజయ్ కుమార్ ఝా, జేడీయూ 4) బైజయంత్ పాండా, బీజేపీ 5) కనిమొళి కరుణానిధి, డీఎంకే 6) సుప్రియా సులే, ఎన్సీపీ 7) శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, శివసేన

# జూన్ లోనే మంత్రివర్గ విస్తరణ

సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఇలాంటి అసత్య ప్రచారాలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బీజేపీ సాధించింది, కోల్పోయింది ఏమిటో ఆ పార్టీ నేతలకే తెలియాలని ఆయన అన్నారు. మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందడం బీజేపీకి అలవాటేనని విమర్శించారు. త్వరలోనే రాజ్యాంగ పరిరక్షణ కోసం 'సంవిధాన్ బచావో కమిటీ'లను, 2026లో డీలిమిటేషన్ దృష్ట్యా పార్టీకి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కమిటీలను వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నిర్మాణ వ్యర్థాలు చెరువుల్లో వేస్తే కఠిన చర్యలు

ఈ మేరకు శనివారం రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, రవాణాదారులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులతో హైడ్రా అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతకు చెరువుల పరిరక్షణ అత్యంత కీలకమని, ఈ దిశగా హైడ్రా ప్రత్యేక చర్యలు చేపడుతోందని వివరించారు. నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పారబోయాలో బిల్డర్లు, రవాణాదారులు ముందే ఒక అవగాహనకు రావాలని ఆయన సూచించారు. "మట్టి తరలింపు కాంట్రాక్టర్‌కు అప్పగించాం, ఆయన ఎక్కడ వేస్తే మాకేంటి?" అనే ధోరణిలో బిల్డర్లు వ్యవహరిస్తే, బాధ్యులందరిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. రవాణా ఖర్చులు ఆదా చేసుకోవడానికి దగ్గరలోని చెరువుల ఒడ్డున వ్యర్థాలు వేస్తే, ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, డ్రైవర్, వాహన యజమానితో పాటు వ్యర్థాలను తరలిస్తున్న నిర్మాణ సంస్థ యజమానిపైనా క్రిమినల్ కేసులు పెడతామని స్పష్టం చేశారు. శిఖం భూముల్లో కూడా ఎలాంటి మట్టినీ నింపరాదని ఆదేశించారు. ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇక్కడ కేసులు నమోదు చేస్తారని తెలిపారు. చెరువుల వద్ద 24 గంటలూ పటిష్టమైన నిఘా ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. చెరువుల్లో అక్రమంగా మట్టి, వ్యర్థాలు వేస్తున్న వారి సమాచారాన్ని అందించాలని నగర ప్రజలను హైడ్రా కోరింది. ఇందుకోసం 9000113667 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను కేటాయించినట్లు తెలిపింది. అంతేకాకుండా, హైడ్రా అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించింది

# జయహో ఆపరేషన్ సింధూర్

కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, బీజేపీ యువమోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి విద్యార్థులు, యువత భారీగా తరలివచ్చారు. జయహో ఆపరేషన్ సింధూర్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీ రాత్రి వరకు కొనసాగింది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు వేలాదిమంది యువత, ర్యాలీకి తరలివచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ హై కమాండ్ నిర్ణయించింది. దానిలో భాగంగా హైదరాబాద్‌లో ర్యాలీ జరిగింది.

# ఆదాయం పెంచే మార్గాలు చెప్పండి

శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

# దేశంలోనే తొలిసారి..అమరావతిలోనే

ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది. సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లోకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి చుట్టూ గోనె సంచిని చుడతారు. ఆ తర్వాత అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంతవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# సంపాదకీయం

## బ్రహ్మోస్‌తో చైనాలో వణుకు

భారత సైన్యం ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్థాన్ ప్రయోగించిన తుర్కియే డ్రోన్లు, చైనా లాంచర్లను కూడా మన ఎస్-400 తునాతునకలు చేసింది. దీంతో పాకిస్థాన్ అమెరికాను శరణు కోరింది. ఇదే సమయంలో భారత సైనిక శక్తిని చూసిన డ్రాగన్ దేశం చైనా ఉలిక్కిపడింది. దీంతో మన సైనిక రహస్యాలు తెలుసుకునేందుకు దొడ్డిగారిన ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో భారత జలాల సమీపంలో చైనాకు చెందిన గూఢచారి నౌక 'డా యాంగ్ యీ హావ్' కదలికలు అనేక అనుమానాలకు తావిచ్చాయి. ఈ నౌక హైడ్రోగ్రాఫిక్ సర్వేల పేరుతో భారత నౌకాదళ కదలికలను, జలాంతర్గాముల రాకపోకలను నిశితంగా గమనిస్తోందని, చైనా-పాకిస్థాన్ రాజకీయ సహకారాన్ని సూచిస్తోందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ నౌక కదలికలు భారత్‌కు సవాల్‌గా మారడమే కాకుండా, హిందూ మహాసముద్రంలో చైనా యొక్క వ్యూహాత్మక ఆసక్తులను కూడా బయటపెడుతున్నాయి.డా యాంగ్ యీ హావ్ ఒక భౌగోళిక, భౌతిక సర్వే నౌకగా చైనా పేర్కొన్నప్పటికీ, దీనిని భారత్‌తో సహా అనేక దేశాలు గూఢచార నౌకగా పరిగణిస్తున్నాయి. ఈ నౌక అధునాతన సెన్సర్లు, హైడ్రోగ్రాఫిక్ పరికరాలతో సముద్ర గర్భంలోని భౌగోళిక నిర్మాణాలను మ్యాప్ చేయగలదు, జలాంతర్గాముల కదలికలను గుర్తించగలదు. మిసైల్ పరీక్షల సమాచారాన్ని సేకరించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ నౌక భారత జలాల సమీపంలో మలక్కా జలసంధి నుండి శ్రీలంక దక్షిణం వైపు కదలడం గమనార్హం. ఈ కదలికలు భారత నౌకాదళం యొక్క ప్రతిస్పందన సామర్థ్యాన్ని, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి యుద్ధ నౌకల కదలికలను పసిగట్టే ప్రయత్నంగా భావిస్తున్నారు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో భాగమైన చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా నిర్మాణంలో ఉంది. ఈ ప్రాజెక్టుపై భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఇది భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తుందని భావిస్తోంది. సీపీఈసీ విజయవంతంగా అమలు కావాలంటే, పాకిస్థాన్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక బలం అవసరం, ఇది చైనాకు కీలకం. డా యాంగ్ యీ హావ్ కదలికలు ఈ ప్రాజెక్టు భద్రత కోసం సమాచార సేకరణలో భాగంగా ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌లోని జివానీ, గ్వాదర్ లేదా జిబౌటీ వంటి ప్రాంతాల్లో చైనా నిర్మించాలనుకుంటున్న సైనిక లాజిస్టిక్స్ బేస్‌కు ఉపయోగపడవచ్చు.ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో అత్యంత అప్రమత్తంగా ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో సమాయత్తమైన యుద్ధ నౌకలు, జలాంతర్గాములు మోహరించబడ్డాయి. ఈ సందర్భంలో చైనా గూఢచారి నౌక కదలికలు భారత నౌకాదళ కమ్యూనికేషన్‌లను అడ్డుకోవడానికి, జలాంతర్గాముల రాకపోకలను ట్రాక్ చేయడానికి ఉపయోగపడవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత నౌకాదళం ఈ కదలికలను నిశితంగా గమనిస్తూ, ఏదైనా దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉంది.చైనా హిందూ మహాసముద్రంలో తన సైనిక, ఆర్థిక ప్రాబల్యాన్ని పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. డా యాంగ్ యీ హావ్ వంటి నౌకలు సముద్ర గర్భంలోని ఖనిజ వనరులను, సముద్ర జలాల స్వభావాన్ని అధ్యయనం చేస్తూ, చైనా నౌకాదళం జలాంతర్గామి యుద్ధ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సమాచారం సేకరిస్తున్నాయి. ఇవి భారత్‌తోపాటు ఇతర దేశాల సైనిక కదలికలను గమనించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు వ్యతిరేకంగా , పాకిస్తాన్‌కు అనుకూలంగా తప్పుడు ప్రచారం చేశాయి టర్కీ, చైనా మీడియా సంస్థలు. అందుకే భారత్ కఠిన చర్యలు తీసుకుంది. పేర్లను మార్చేందుకు గతంలోనూ చైనా ప్రయత్నాలు చేసింది.

2017 నుంచి ఇప్పటికి నాలుగు సార్లు ఇలా కొన్ని ప్రాంతాల పేర్లు మార్చుతూ వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అంటూ మరోసారి స్పష్టం చేసిన కేంద్రం.. ఇలా భారత భూభాగాల పేర్లు, మ్యాప్‌లు మార్చే హక్కు చైనాకు లేదని కౌంటర్ ఇచ్చింది. అంతర్గత భద్రతపై సమావేశంలో చైనా గ్లోబల్ టైమ్స్‌పై కూడా నిషేధం విధించినట్టు అమిత్‌షా ప్రకటించారు.అధునాతన టెక్నాలజీని ఉపయోగించడం తోనే ఆపరేషన్ సింధూర్ విజయవంతమయ్యిందన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. 10 శాటిలైట్ల సాయంతో ఆపరేషన్ సింధూర్ పూర్తి చేశారు. దీంతో ప్రపంచానికి భారత్ సత్తా తెలిసిందన్నారు అశ్విని వైష్ణవ్. యూపీ లోని జేవర్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

యూపీలో తొలి సెమీ కండక్టర్ యూనిట్ కాగా దేశంలో ఇది ఆరో యూనిట్ అని తెలిపారు.మరోవైపు భారత్ అమ్ముల పొది మరో అస్త్రం చేరింది. యాంటీ డ్రోన్ సిస్టమ్ భార్గవాస్త్రను విజయవంతంగా ప్రయోగించారు. ఒడిశా లోని గోపాలపురం తీరంలో ఈ ప్రయోగం జరిగింది. గాలి లోనే డ్రోన్లను ధ్వంసం చేసే వ్యవస్థను సోలార్ డిఫెన్స్ సిస్టమ్ తయారు చేసింది. మరోవైపు పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత్ జామ్ చేసింది. 23 నిముషాల పాటు పాక్‌కు చైనా ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను జామ్ చేసింది.2024లో యువాన్ వాంగ్-6, జియాంగ్ యాంగ్ హాంగ్-03 వంటి ఇతర చైనా నౌకలు హిందూ మహాసముద్రంలో కదలికలను గమనిస్తే, చైనా ఈ వ్యూహం దీర్ఘకాలికమని స్పష్టమవుతుంది.చైనా గూఢచారి నౌక కదలికలు పాకిస్థాన్‌కు మద్దతుగా సంకేతాలను పంపేందుకు, భారత్ యొక్క సైనిక సన్నాహాలను ముందుగా గుర్తించేందుకు ఉద్దేశించినవిగా భావిస్తున్నారు. ముఖ్యంగా, కరాచీ లేదా గ్వాదర్ వంటి పాకిస్థాన్ యొక్క వ్యూహాత్మక ప్రాంతాలపై భారత్ దాడి చేసే అవకాశం ఉంటే, ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌కు హెచ్చరికగా ఉపయోగపడవచ్చు.

ఇది చైనా-పాకిస్థాన్ సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశంగా కనిపిస్తుంది. మరో వైపు పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన జరిగిన దాడిలో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీశారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ భారత్.. ఈ దాడి చేసింది పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులేనని గుర్తించింది. దీంతో అటు దౌత్యపరంగా ఇటు సైనిక పరంగా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇక అప్పటి నుంచి పాకిస్థాన్‌కు నీళ్లు వెళ్లకుండా చేస్తోంది. అయితే ఈ ఒప్పందం రద్దు తర్వాత పాకిస్థాన్ మంత్రులంతా భారత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్ నీళ్లను ఆపేస్తే తామేమీ ఊరుకోమని, యుద్ధం చేస్తామని హెచ్చరించారు.

అలాగే ఈ నదిపై నిర్మాణాన్ని అయినా బాంబులు పెట్టి పేల్చేస్తామని అన్నారు. పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో ఏమన్నారంటే.. సింధు నదిలో పాకిస్థాన్ నీళ్లైనా పారాలి లేదా భారతీయుల రక్తమైనా పారాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా భారత్‌ను భయపెట్టే ప్రయత్నం చేశారు.

# నేడు అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 18న నిర్వహిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో, సమాజ అభివృద్ధిలో మ్యూజియంల పాత్రపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రజల మధ్య సాంస్కృతిక మార్పిడి, పరస్పర సహకారం, శాంతి పట్ల అవగాహన కల్పించేందుకు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ (ఐకామ్) సర్వప్రతినిధి సభ తీర్మానం ప్రకారం ఏటా మే నెల 18వ తేదీని అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంగా జరుపుకోవాలని 1977లో నిర్ణయించింది. మ్యూజియం నిపుణులు ప్రజలను కలవడానికి, మ్యూజియంలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారిని తెలియచేయడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతోంది.2009లో ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించింది. 2009లో జరిగిన అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం వేడుకల్లో 90కి పైగా దేశాలలో 20,000 మ్యూజియంలు వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. 2010లో 98 దేశాలు, 2011లో 100 దేశాలు, 2012లో 129 దేశాలలో 30,000 మ్యూజియంలు ఈ వేడుకలో పాల్గొన్నాయి. 2011లో ఈ దినోత్సవ అధికారిక పోస్టర్ 37 భాషలలోకి అనువదించబడింది. 2012 నుండి ఈ సంఖ్య 38కి పెరిగింది.




## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై నిప్పులు చేరిగిన

# మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ శాసనసభ్యుడు నడిపల్లి దివాకర్ రావు నివాసం వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ నేను ఎం ఎల్ ఏ గా ఉన్నప్పుడు మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగంగా ఎన్నో పనులు జరిగాయి అందులో మంచిర్యాల కి గుండెకాయ లాంటిది మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి 2018లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 164 కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది మంజూరు చేసిన బ్రిడ్జికి టెండర్ ప్రక్రియ స్థల సేకరణ అగ్రిమెంట్ మట్టి పరీక్షలు కూడా పూర్తి కావడం జరిగింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారిన తర్వాత మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల ప్రజల మీద ఉన్న కోపంతో ద్వేషంతో ఈర్ష్యతో ఈ బ్రిడ్జి పూర్తయితే మంచిర్యాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది నాకు పేరు వస్తుంది అని దురాలోచనతో ఆ బ్రిడ్జ్ ను మారుస్తూ ఆ బ్రిడ్జి కి బదులుగా ప్రత్యామ్నాయ రోడ్ గా లక్ష్మి టాకీస్ నుండి అమరవీరుల స్తూపం నుండి రాళ్ల వాగు నుండి రంగపేట నుండి పాత మంచిర్యాల ఆర్ ఒబి రోడ్డు వరకు ఈ మధ్యకాలంలో మార్చబడింది మేము తీసుకొచ్చి నిధులు మార్చడం కాకుండా మేము తెచ్చిన పనులు యధావిధిగా చేసుకుంటూ మంచిర్యాల అభివృద్ధికి నిధులు తేవాల్సిన మీరు తెచ్చే నిధులను పేరు మార్చి దారులు మళ్లించడానికి ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు. అలాగే మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి ఎంతో ప్రాధాన్యత గల బ్రిడ్జి ఒక్కసారి ఆ బ్రిడ్జి మీద నుండి కరీంనగర్ కి వెళితే 18 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది అని ఎందరో సంతోషపడ్డారు కానీ ప్రతి ఒకరికి ఆ సంతోషం లేకుండా చేసిన ఏకైక వ్యక్తి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ బ్రిడ్జి ను పక్కదారి పట్టించి మంచిర్యాల ప్రజలకు అన్యాయం చేసిన వాడిగా చరిత్రలో నిలిచిపోతా వని అన్నారు. మంచిర్యాల ప్రజలకి ఎంతో ప్రాధాన్యత గల ఉపయోగపడే ఈ బ్రిడ్జిని ఈ విధంగా చేయడాన్ని మంచిర్యాల లోని మేధావులు విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ ఒకసారి గమనించాలి అని అన్నారు. 2028 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే మంచిర్యాల ఎగిరేది గులాబీ జెండానే, 2028 ఎన్నికల తర్వాత నూటికి నూరు శాతం మంచిర్యాలకి గుండెకాయ లాంటి మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జిని మళ్లీ ఏదా స్థానంలో నిర్మిస్తామని అన్నారు. అలాగే మహా ప్రస్థానం నిర్మాణంలో ఎన్నో అక్రమాలు చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 4 కోట్ల పనికి 11 కోట్ల బిల్లు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కి వచ్చిన ఎమ్మెల్యే పదవి బంగారు బాతు లాగా కనిపిస్తుంది మహాప్రస్థానం మొదటగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని ప్రకటించి తర్వాత దానిని 11 కోట్లగా మార్చడం జరిగింది. మహాప్రస్థానానికి 4 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి 11 కోట్ల రూపాయలు దండుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు కట్టకుండా మంచిర్యాల గోదావరి నుండి అడ్డగోలుగా ఇసుక మట్టి అక్రమ రవాణా చేసి మహాప్రస్థానంలో పోయడం జరిగింది ఆ మట్టి పోసిన టిప్పర్ల యజమానికి ఇసుక మట్టి బయట అమ్ముకునే విధంగా అతనికి వసతులు కల్పించి ఆ ప్రస్థానంలో ఇసుక మట్టి పోయడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే మహాప్రస్థానంలోనే చాలా పెద్ద అవినీతి జరుగుతుందని అర్థమవుతుంది మహాప్రస్థాన నిర్మాణంపై విచారణ జరిపి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ అండతో అవినీతికి సహకరించిన అధికారులపై పాల్పడిన వ్యక్తులపై తగులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహాప్రస్థానం నిర్మించిన భూదాన్ భూమి కూడా ఒకప్పుడు నేను ( దివాకర్ రావు )2014 లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్రమార్కుల నుండి ఈ భూదాన్ భూమిని కాపాడి ప్రభుత్వానికి అప్పజెప్పిన భూమి అని గుర్తు చేశారు. ఆ భూమిని 8 మంది తలో మూడు ఎకరాల చొప్పున కబ్జా కి కుట్ర చేశారు అని అన్నారు. ఇప్పుడు మీరు నిర్మించిన స్మశాన వాటికను అక్కడ నిర్మించడం వల్ల దాన్ని చుట్టుప్రక్కల ఉన్న 24 ఎకరాల భూమి నిరుపయోగంగా అయ్యింది ఈ మహాప్రస్థానంలో దాన సంస్కారాలు చేసినప్పుడు అటుగా పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు స్మశాన వాటిక నుండి వచ్చి పొగ మీదగా రాకపోకలు కొనసాగించాలి అదేవిధంగా పుష్కర ఘాటు మీదకు దేవాలయాల మీదకు ఇళ్ళ మీదకు కూడా స్మశాన వాటిక నుండి పొగ వస్తుంది అని అన్నారు.. ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గోదావరి నది ఒడ్డున కొనుగోలు చేసిన భూమిలో స్మశాన వాటిక నిర్మిస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుంది.కానీ అక్కడ స్మశాన వాటిక నిర్మిస్తే దివాకర్ రావు గారికి పేరు వస్తుందని అక్కస్సుతో అక్కడి భూమిలో నిర్మించలేదు అని అన్నారు.మహాప్రస్థానం నిర్మించే స్థలం ఎవరికి నచ్చలేదు ఆఖరికి భగవంతునికి కూడా ఇష్టం లేదు మంచిర్యాల ప్రజల ఆ ఇష్టంతో నిర్మించే ఆ మహా ప్రస్థానం వద్ద ఒక అమాయ యువకుడు 31-01-2025 రోజున కరెంట్ షాక్ తో మరణిస్తే ఆ విషయాన్ని కూడా బయటకు రాకుండా చేశారు. అలాగే మంచిర్యాల మహాప్రస్థానం ప్రభుత్వ నిర్మాణం కాబట్టి దానిని ప్రభుత్వమే మెయింటైన్ చేయాలి కానీ స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మహాప్రస్థానం మెయింటెనెన్స్ పేరు నెపంతో వ్యాపారస్తుల నుండి కుల సంఘాల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు కావున మహానప్రస్థానం మెయింటెనెన్స్ ప్రభుత్వానిది కాబట్టి మంచిర్యాల జిల్లా కలెక్టర్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇది ప్రభుత్వ పరంగానే మెయింటైన్ చేయాలని మెయింటైన్ చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు నాయకులు పాల్గొన్నారు.

## తెనాలిలో మంత్రి నాదెండ్ల పర్యటన

**తెనాలి** రాష్ట్ర ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఉదయం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ బొమ్మ దగ్గర నుంచి కవిరాజా పార్క్ మీదగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. స్థానిక ప్రజల వద్ద నుండి సమస్యలని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారుల సమక్షంలోనే పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు

## ఇండోర్ స్టేడియంలో

## మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు

**గచ్చిబౌలి** ప్రపంచ సుందరి పోటీల్లో భాగంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న స్పోర్ట్స్ ఫైనల్స్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. హాజరైన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు, క్రీడాకారులు తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు. తరువాత బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు.

## ఉమ్మడి కడప జిల్లాలో 13 మంది

## తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు

**బద్వేలు** అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ విషయంలో నిబంధనలు అతిక్రమించారని జిల్లాలోని 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. గతంలో 20 ఏళ్ల కాలపరిమితితో అసైన్డ్ భూముల పై రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ చట్ట సవరణలు చేసిన విషయం తెలిసిందే. అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయడంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు రావడంతో ఉమ్మడి కడప జిల్లా జిల్లా రెవెన్యూ యంత్రాంగం విచారించింది. అప్పట్లో ఆయా మండలాల్లో పనిచేసిన తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

అప్పట్లో తహసీల్దార్లుగా పనిచేసిన అనూరాధ (మైదుకూరు), వి.గంగయ్య (పోరుమామిళ్ల) మధుసూదన్ రెడ్డి (బద్వేల్), విజయకుమారి (వీఎన్‌పల్లె), లక్ష్మీనారాయణ (లింగాల), మహబూబ్ బాషా (సింహాద్రిపురం), గుర్రప్ప (జమ్మ లమడుగు), ఉదయభాస్కర్ రాజు (పెండ్లిమర్రి), సువర్ణ (బి.మఠం), సరస్వతి (కమలాపురం) రామచంద్రుడు (కాశినాయన), వెంకటసుబ్బయ్య (వేముల), శంకర్రావు (వల్లూరు) లు షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ప్రధానంగా మైదుకూరు, లింగాల, బి.మఠం, జమ్మలమడుగు మండలాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తెలిసింది.

## బద్వేల్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ నిర్వహించిన అధికారులు

**బద్వేలు** స్వర్ణాంధ్ర, స్వచ్ఛభారత్ లో భాగంగా శనివారం బద్వేలు ఆర్టీసీ బస్టాండులో స్వచ్ఛభారత్ చేపట్టిన ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ వెంకట నరసింహారెడ్డి, ఆర్టీసీ డిఎం నిరంజన్, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ఫారెస్ట్ ఆఫీసర్ తో పాటు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నెల్లూరు నగరం లో నేరాలు అరికట్టేందుకు

# పోలీసులు ప్రత్యేక గస్తీలు

**- రాత్రి 10 గంటల దాటిన తర్వాత**
**సరైన కారణం లేకుండా రోడ్లపై తిరిగితే చర్యలు**

**నెల్లూరు** నెల్లూరు నగరంలో శుక్రవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ స్వయంగా నైట్ బీట్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, పోలీసులు సరైన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారా లేదా నగరం లో వ్యాపార సముదాయాలు సమయ పాలన పాటిస్తూ వున్నారా లేదా అని ఆరా తీశారు. నెల్లూరు నగర డిఎస్పీ సింధు ప్రియా శుక్రవారం అర్ధరాత్రి నేర నియంత్రణ లో బాగంగా ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి నగరంలో పలుచోట్ల,ముఖ్యమైన జంక్షన్ల వద్ద,శివారు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇప్పటి కే నేరాలకు,నేరస్థులకు కేంద్ర బిందువుగా మారిపోయిన నెల్లూరు నగరాన్ని నేర రహిత నగరంగా మార్చే ప్రక్రియ లో భాగంగా జిల్లా ఎస్పీ జీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన నగర డిఎస్పి సింధు ప్రియా గత కొన్ని రోజులుగా నగరంలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పెట్రోలింగ్ తనిఖీలు నిర్వహిస్తూ త్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మత్తులో ఉన్న అనేకమందికి పోలీసు పవర్ చూపించారు. సింధుప్రియ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో సరైన కారణము లేకుండా రాత్రిపూట బైకుల్లో తిరుగుతూ సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆకతాయిలు ఈరోజు తమకు దొరకకపోయినా మరొక రోజు ఖచ్చితంగా దొరికి తీరుతారని అప్పుడు కచ్చితంగా పోలీస్ కౌన్సిలింగ్ ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా ఉన్నారు అనే విషయాలపై ఒకన్నేసి ఉంచాలని మొదటి బాధ్యత తల్లిదండ్రులదని, తాగి తల్లి తండ్రులు మాట వినని పిల్లలు గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నెల్లూరు నగరం లో ఆకతాయిలు తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని నగర డీఎస్పీ సింధు తెలిపారు. .

## జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న

# సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ




**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన వాలెంటర్ లకు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు, కిట్లను అందజేసిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాద రూపంలో గాయపడిన 50 వేల రూపాయల బీమా, ప్రమాదంలో మరణించిన 5 లక్షల రూపాయల బీమాను పవన్ కళ్యాణ్ కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరంగాను జూన్ నెలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కనుక అభిమానులు, జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ సభ్యుడిగా చేరి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజవర్గం లో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకొని మరణించిన 5 మంది జనసేన కార్యకర్తల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున భీమాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలియజేశారు. 2024 సంవత్సరం గాను సభ్యత్వాలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన వాలంటరీలకు, సభ్యత్వం తీసుకున్న క్రియాశీల సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడ్వకేట్ చెన్నమ్మ, రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, దేవా ఆంజనేయులు, భూమా మహేష్ రెడ్డి, బ్రహ్మేంద్ర కుమార్, కోటి , రాజారాం , రమణచారి, చైతన్య, కేశవ, గురుగు సుబ్బయ్య, ఫరూక్ భాష, బండి సుబ్బయ్య, ఆకుల సురేంద్ర, ప్రతాప్, రామయ్య, మైలారు శ్రీను, మహ్మద్ రఫీ, దవనం నరసింహ, లోకేష్ గౌడ్, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి కాంగ్రెస్‌లో ఢిష్యూం..ఢిష్యూం

**సూర్యాపేట** సూర్యాపేటజిల్లా తుంగతుర్తి లో కాంగ్రెస్ వర్గపోరు మరోసారి బయటపడింది. సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారంటూ రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఘటనలో ఇద్దరి కి గాయాలు అయ్యాయి. సమాచారం తెలిసి పోలీసులు రంగ ప్రవేశం చేసి లాఠీ ఛార్జ్ చేసారు. లాఠీ చార్జ్ లో ఒకరి కాలు విరిగింది.

# ఎదులాపురంలో సిపిఐ నేతల పర్యటన

**ఖమ్మం** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ , తాళ్ళేసేతండాలో సిపిఐ బృందం ఈరోజు పర్యటించింది. ఆయా ప్రాంతాలలో మున్నేటిపై చేపడుతున్న కేబుల్ బ్రిడ్జి, రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులను పరామర్శించారు.
ఇల్లు కోల్పోతున్న వారికి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని, స్థలం కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలి అని సిపిఐ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధైర్య పడవద్దని సిపిఐ పార్టీ బాధితుల తరపున అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఇందులో భాగంగా బాధితులు సిపిఐ బృందానికి తమ గోడును వెల్లబోసుకున్నారు. కనీసం తమకు ఇంత నష్టం జరుగుతున్న ఒక్క మాట కూడా మాట్లాడకుండా తమ పని చేసుకుంటూ వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రక్తపోటుపై అవగాహన కార్యక్రమము



**కమాన్ పూర్** ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సంస్థ 8వ కాలనీ లో గల ఆర్జీ2 ఏరియా సెక్టార్ 3 డిస్పెంసరి నందు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు రావడానికి గల కారణాలు అలాగే నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని, నిత్య వ్యాయామం చేయడం,ఉప్పు సేవనాన్ని తగ్గించడం, ధూమపానం,మద్యపానం మానేయడం, ఆహారంలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమంగా నిద్ర పోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం అలాగే ప్రతిరోజు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 30 నిమిషాలు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, ధూమపానం మరియు మద్యపానం మానివేయడం వంటివి చేయాలని సూచించారు.ఈ సంవత్సరం 2025 నేపద్యం: రక్తపోటును ఖచ్చితంగా కొలవండి. నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి.ముఖ్య అతిధిగా హాజరైన డిజియం పర్సనల్ఁడ అధికార ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ గారు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి అందరికీ అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డా. చంద్ర శేఖర్, డా. ఆదినారాయణ మరియు పార మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ నిర్మాణ లోపం వల్ల గోడకూలి గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలి

**- సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**




**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్డు నందు ఎల్లమ్మ బీడు దగ్గర మూడు అంతస్తుల భవన నిర్మాణ దశలో కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ జరిపిన నిర్మాణ రాహిత్య లోపాల వలన గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ గారికి ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ నిన్నటి రోజున(16.05.2025) శుక్రవారం రాత్రి 8 సమయంలో నిర్మాణం నందు గల మూడంతస్తుల భవనం నుండి ఒక గోడ కూలి పక్కనే ఉన్న పూరి గుడిసె రేకుల ఇళ్ల పై నేలకొరిగిందని అన్నారు. గుడిసెలే ఉన్న 14 మంది పేద ప్రజలు ఉమ్మడి కుటుంబంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు . మూడంతస్తుల భవనంలోని గోడ నేలకొరగడం వలన కురువ శ్రీరాములు గారి కుటుంబం నందు గల ఇద్దరు పిల్లలు పై తీవ్ర గాయాలై వారి పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ఇద్దరు చిన్నారులు లిఖిత,రుచిత కర్నూలు కేర్ హాస్పిటల్ నందు వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. కురువ శ్రీరాములు కూడా తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు వలన ప్రమాదం నుండి బయటపడ్డారని అన్నారు. నిర్మాణ బాధ్యత రహితంగా వ్యవహరించిన ప్రైవేటు ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ పై ఏమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీర్ వారి లైసెన్సును రద్దు చేయాలని కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన వారి నుండి క్షతగాత్రులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, నేలకొరిగిన పూరిగుడిసెకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పూర్తిగా కోలుకునేంతవరకు ప్రవేట్ ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ వారే ఆసుపత్రి ఖర్చులు భరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మున్సిపాలిటీ అధికారులు భవన నిర్మాణం చేపడుతున్నటువంటి వారికి పూర్తిగా అవగాహన కల్పించి, నిర్మాణ రహితంగా ఉన్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ నాయకులు ఎస్.మునెప్ప,యూసఫ్,ఏఐకెఎంఎస్ నాయకులు పెద్దారెడ్డి,ఎల్లప్ప,మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆటపాటలతో అలరిస్తున్న చిన్నారులు



**కౌతాళం** మండల కేంద్రం లో గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్లో ఆటపాటలతో చిన్నారులు అలరిస్తూ పుస్తకాలు చదువుతున్నారని గ్రంథాలయ అధికారి మధులిన తెలిపారు.శనివారం వారు మాట్లాడారు. వేసవి సెలవుల్లో చిన్నారులకు గ్రంథాలయాలు, వాటి ప్రాముఖ్యత తెలుపుతూ విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించడం, విద్యార్థులచే పద్యాలు చెప్పిస్తూ ఆట పాటలతో పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయంలో ఈ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ జూన్ 6 వరకు ఉంటుందని, విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. : చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో మేధో శక్తి పెరుగుతుందని గ్రంథాలయ అధికారిని మధులీన పేర్కొన్నారు. సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి, విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలి పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

# చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా అన్నదానం

**తిరుపతి** శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం, తిరుపతి సత్యనారాయణపురం జ్యోతుల మహోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం కీర్తిశేషులు మాలే వెంకటరత్నం జ్ఞాపకార్థంగా అన్న వితరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని వాళ్ళ కుమారులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మాలే వెంకటరత్నం భార్య చౌడమ్మ, కుమారులు మాలే ప్రవీణ్ కుమార్, మాలే నాగేంద్ర కుమార్, మాలే యుగంధర్ ,మాలే రాంబాబు ,మాలే హరికృష్ణ ,మాలే మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొగట వీర క్షత్రియ తిరుపతి జిల్లా అధ్యక్షులు మందపల్లి బాబు , గుడి కమిటీ సభ్యులు వెంకటకృష్ణ చంగల్ రాయులు సైతం పాల్గొన్నారు.

# పోలీసులకు నక్షత్ర హాస్పిటల్‌లో ఆరోగ్య భద్రత సేవలు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**అదిలాబాద్** ధ్రువీకరణ పత్రాన్ని నక్షత్ర హాస్పిటల్ యజమాని డాక్టర్ సందీప్ ఐత్వార్ కు అందజేసి సేవల ప్రారంభం. జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో జిల్లాలో మొట్టమొదటి నక్షత్ర హాస్పిటల్ ఆరోగ్య భద్రత కింద పోలీసులకు సేవలందించనుంది. ఇన్ పేషంట్ విభాగం నందు ఉచిత వైద్య సేవలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు పొందవచ్చును. న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు హాస్పిటల్ ను పరిశీలించి వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ. పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కింద వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో ఆదిలాబాద్ జిల్లా లోనే మొట్ట మొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్ నందు పలు విభాగాలలో ఇన్ పేషెంట్ అయిన వారికి ఉచిత వైద్య సేవలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక నక్షత్ర హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను మరియు అందించే సేవలు హాస్పిటల్ నందు అందించబడే వైద్య సేవల పద్ధతిని పరిశీలించారు. ఐ సి యు, ఎన్ ఐ సి యు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ లాంటివి పరిశీలించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలం లో అందించాలని సూచించారు. ఆరోగ్య భద్రత కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్ మరియు శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి సదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పటల్ లో తెలుపబడిన సేవలను ఇన్ పేషెంట్ విభాగం నందు పొందవచ్చునని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎస్పిడిసిఎల్‌లో పరిసరాల పరిశుభ్రం



**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ సంస్థ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని, పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, పిహెచ్ జానకిరామ్, ఎన్. శోభా వాలెంటీనా, కె.ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎం. గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు సి. ప్రసాద్, సురేంద్ర రావు, మురళి, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ఫైర్

**మునుగోడు** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రి పదవిపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదని, గతంలో ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత తెచ్చిన నిధుల పనులను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

అంతేకాదు, చౌటుప్పల్ పట్టణంలోని కంపెనీలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధికార పార్టీ పై నిప్పులు చెరిగారు.

# మునిసిపల్ కమిషనర్‌ను తొలగించాలి

**మిర్యాలగూడ** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. మున్సిపల్ కమిషనర్ విధుల పట్ల నిర్లక్ష్యం,మతపరమైన వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు చేసారు. సమస్యలు చెప్పేందుకు వచ్చే వారి పట్ల కమిషనర్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడంటూ విమర్శలు గుప్పించారు. కమిషనర్ యూసుఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేసారు. కమిషనర్ తో బీజేపీ నాయకుల వాగ్వివాదం జరిగింది.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి

**- కమిషనర్ ఎన్.మౌర్య**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ధ హీట్ నినాదంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతలను తగ్గించేలా మొక్కలు నాటడం, చలివేంద్రాలు ఏర్పాటు, పశు పక్ష్యాదుల కొరకు నీటి తొట్టెల ఏర్పాటు, పారిశుధ్య కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టోపీలను అందజేశారు. ప్రజలు, ఉద్యోగులు అందరూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో భాగంగా నాలుగు నెలల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ నెల బీట్ ధ హీట్ నినాదంతో ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగేలా పాల కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వేడి పెరగకుండా మొక్కలు నాటడం, రూఫ్ టాప్ గార్డెనింగ్ తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. నగరంలో ఎండ వేడిమి నుండి రక్షణ పొందేలా మరిన్ని కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నామని అన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ మునికృష్ణ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పూకా విజయకుమార్, కార్పొరేటర్లు అన్నా అనిత, రేవతి, ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తుడా టవర్స్ నిర్మాణ పనులు పరిశీలించిన ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య



తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మాణ పనులను శనివారం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ప్లాన్ ప్రకారం పనులు చేయాలని, ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణా రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వారాహి జ్యువెలర్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మేయర్ డాక్టర్ శిరీష



తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న హోటల్ క్యాన్సస్ లో శనివారం వరాహి జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ను తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వారాహి జ్యువలరీ బంగారం, డైమండ్, కుందన్ అభరణాలు అమ్మకాలు మరియు ప్రదర్శన రెండు రోజుల (17,18) శనివారం , ఆదివారం నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, తిరుపతిలో కలిగి ఉన్న విళ్లు ప్రతి సంవత్సరం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన ఆభరణాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటాయని తెలిపారు. వారాహి జ్యువలరీ నిర్వాహకులు మాట్లాడుతూ బ్రాండెడ్ తో చిన్న కలెక్షన్ నుంచి పెద్ద కలెక్షన్ వరకు అందుబాటులో ఉన్నాయని, బంగారం ధరపై 150 రూపాయలు తగ్గింపు ఇస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కరణం, మేనేజర్ అనిత రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ లిహారి, నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అధికారులపై మంత్రులు గుర్రు..

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది.పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురవ్వుతున్నాయన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్..మంత్రులుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు-అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి?ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకీ పెరిగిపోతుందట.దీంతో కొంతమంది మంత్రులు..తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం..అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుస గుసలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క?సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ఆది తనకు సంబంధం లేదని .. పై అధికారులు నిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది . ఇక టూరిజం పాలసీ విషయంలోనూ సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట.ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖ పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా .. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట ? అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట.సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది .. ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరైనా ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు విన్పిస్తున్నాయి మంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కారం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.అంతేకాదు?తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట.

తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియకుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుండడాన్ని అమాత్యులు జీర్ణించుకోలేకపోతున్నారట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంత్ నేరుగా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపుతోంది ? అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించకపోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది.

ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# పోలీస్ వాహనాలకు పెట్రో బకాయిలు

**అదిలాబాద్ :** తెలంగాణలో పోలీసు శాఖ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. పోలీస్ వాహనాలకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతోపాటు, స్టేషన్ నిర్వహణ, వాహన మరమ్మతులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం వల్ల పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పోలీస్ కమిషనరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.పోలీస్ వాహనాలకు ఇంధన సరఫరా కొరత రాష్ట్రవ్యాప్తంగా సమస్యగా మారింది. జనవరి 2025 నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన సరఫరాదారులు సేవలు నిలిపివేస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండగా, సిరిసిల్ల, రామగుండం ప్రాంతాల్లో రూ.40 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపడం కష్టతరంగా మారింది.పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు కేటాయించాల్సిన బడ్జెట్ కూడా గత మూడు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌లలో కనీస సౌకర్యాలైన కార్యాలయ సామగ్రి, విద్యుత్ బిల్లులు, ఇతర నిత్యావసరాలకు కూడా నిధులు అందక, సిబ్బంది సొంత ఖర్చులతో ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు..పోలీస్ వాహనాల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించకపోవడంతో, వాహనాలు రిపేర్ కాకుండా గ్యారేజీల్లోనే ఉంటున్నాయి. దీనివల్ల అత్యవసర సమయాల్లో పెట్రోలింగ్, నేర నియంత్రణ వంటి కీలక విధులు దెబ్బతింటున్నాయి. కొన్ని సందర్భాల్లో, పోలీసులు సొంత డబ్బుతో రిపేర్‌లు చేయించి, బిల్లులు సమర్పించిన తర్వాత సర్దుబాటు చేసుకునే పరిస్థితి నెలకొంది.నిధుల కొరతతో పోలీసు సిబ్బంది తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంధనం, స్టేషన్ నిర్వహణ, వాహన రిపేర్‌ల కోసం ఖర్చు చేసిన డబ్బును తిరిగి పొందడానికి నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఆర్థిక ఒత్తిడి వల్ల పోలీసుల ఉత్సాహం, విధి నిర్వహణపై ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు కోరుతున్నారు. బిల్లుల చెల్లింపులు, బడ్జెట్ కేటాయింపులను వేగవంతం చేయాలని, లేకపోతే రాష్ట్రంలో చట్టబద్ధత, శాంతిభద్రతల నిర్వహణపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వల్ల రోజువారీ కార్యకలాపాలు, నేర నియంత్రణ ప్రభావితమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, నిధుల కేటాయింపు, బిల్లుల చెల్లింపు ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉంది.

# మండలి ఛైర్మన్‌పై అవిశ్వాసం..

**విజయవాడ :** ఏపీలో( కూటమి దూకుడు మీద ఉంది. పాలనాపరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి కూడా హాజరు కావడం లేదు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రకటనలు చేస్తున్నారు తప్ప.. నేరుగా ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలి కొండంత అండగా నిలుస్తోంది. ఆ పార్టీ బలమైన వాయిస్ వినిపించగలుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి పై చేయి సాధించాలని కూటమి భావించింది. కానీ ఈ ప్రయత్నాన్ని కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డు తగులుతోంది. శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు ద్వారా ఆ రాజీనామాలు ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టింది. దీంతో కూటమి తాజాగా ఓ నిర్ణయానికి వచ్చింది. ఏకంగా శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజును దించేయాలన్న నిర్ణయానికి రావడం విశేషం.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఆ పార్టీ బలం శాసనమండలిలో 38. అయితే ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. వారు రాజీనామాలు ప్రకటించి ఆరు నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారు త్రిశంకు స్వర్గంలో ఉండిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేక.. వేరే పార్టీలో చేరలేక సతమతం అవుతున్నారు. తమ రాజీనామాను ఆమోదించాలని వారు లేఖలు రాస్తున్న చైర్మన్ మోసేన్ రాజు స్పందించడం లేదు. తాము సరైన ఫార్మేట్ లో రాజీనామా చేసినా చైర్మన్ స్పందించకపోవడంపై రాజీనామా చేసిన వారంతా ఆగ్రహంతో ఉన్నారు. న్యాయ పోరాటానికి సైతం సిద్ధపడుతున్నారు.ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత.. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ వంటి ఎమ్మెల్సీలు అంతా రాజీనామా బాట పట్టారు. ఇటీవల శాసనమండలి వైస్ చైర్మన్ జియాఖానం సైతం రాజీనామా చేశారు. అయితే వీరంతా ఫార్మేట్లో రాజీనామా చేసిన.. మండలి చైర్మన్ ఆమోదించడం లేదు. నిత్యం పెండింగ్ లో పెడుతున్నారు. కనీసం సమాధానం కూడా ఇవ్వడం లేదు. ఎన్నిసార్లు లేఖలు రాసినా వారు స్పందించడం లేదు. అయితే వారంతా రాజీనామా చేసి కూటమి పార్టీల్లో చేరాలనుకున్నారు. అలా ఖాళీ అయిన స్థానాలు కూటమి ఖాతాలో చేరే అవకాశం ఉంది. అదే జరిగితే కూటమి బలం అమాంతం పెరగనుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుముఖం పట్టనుంది. అందుకే శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు ద్వారా ఆ రాజీనామాలు ఆమోదించకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది.మరోవైపు శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు పదవీకాలం 2028 వరకు ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి.. కూటమి బలం పెరగాలంటే మరో ఏడాదిన్నర వేచి చూడాల్సి ఉంది. అందుకే టిడిపి కూటమి ఒక బలమైన నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఏకంగా చైర్మన్ మోసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఒక పదిమంది ఎమ్మెల్సీల వరకు కూటమి వైపు వచ్చారు. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. అటువంటి వారితో అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేయించి మోసేన్ రాజును చైర్మన్ కుర్చీ నుంచి దించేందుకు టిడిపి కూటమి గట్టిగానే ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్



**క్లస్టర్** ఎన్టీటీ డేటా, నెయిసా సంయుక్తంగా రూ. 10,500 కోట్ల పెట్టుబడులు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకున్నాయి.టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ షరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్‌ఎస్‌ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

# పీక్‌కు చేరిన విద్యుత్ వినియోగం

**హైదరాబాద్ :** గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని.. భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రేవంత్ సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి.. రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది.. అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 2025?26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని.. భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు.పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని ఆదేశించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టం చేశారుగ్లోబల్ కెపబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని సీఎం రేవంత్ వివరించారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు..ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్‌ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని.. విద్యుత్తు శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలని.. సీఎం రేవంత్ ఆదేశించారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు10.ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని, హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని సూచించారు.

# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పరీక్షల నియంత్రణ అధికారి



**మంథని** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రంలోని ప్రతి పరీక్ష హాలును సందర్శించి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో ఉన్న డిజిటల్ క్లాస్ రూమ్ లో, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ మొదలైన సౌకర్యాలు కలిగి ఉన్నాయని విద్యార్థులు ఈ కళాశాలలోని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ ను ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుంద, మానస, అబ్జర్వర్ స్వప్న బోధ నేతర సిబ్బంది సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నెంబర్ లేని వాహనాలు సీజ్

**కాకినాడ** కాకినాడకాకినాడ నగరంలో నెంబర్ ప్లేట్ లేని 80 ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు ఆకస్మిక దాడులు చేసి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగరాదని అలా తిరిగిన ఎడల నేరం అవుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.. ఈ దాడుల్లో ట్రాఫిక్ సిఐలు రమేష్, రామారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు...

# వరి కొనుగోలు కేంద్రంలో తూకాల మోసం

**- రెండు వెయింగ్ మెషిన్లు సీజ్**

**సంగారెడ్డి** జిన్నారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాన్నితూనికలు, కొలతల శాఖ అధికారి అనిల్ కుమార్ తనిఖీలు చేసారు. వడ్లు తూకం చేయగా 1క్వింటాల్ కి సుమారు రెండు కిలోల వడ్లు తక్కువగా వస్తున్నాయని నిర్ధారించారు. ఐకెపి కొనుగోలు కేంద్రలా నిర్వాహకులపై కేసు నమోదు చేసారు. తూకంలోని అవకతవకలు పరిశీలించి రెండు తూకాలను (వేయింగ్ మిషన్స్) ను సీజ్ చేసారు. తరువాత జిన్నారం ఐకేపి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మోసలపై విషయం తెలుసుకొని డీఆర్డీఓ పీడీ జ్యోతి కుడా అకస్మాత్తుగా తనిఖీలు జరిపారు క్వింటాలకు 8 కిలోల దాన్యం అదనంగా వసూళ్లు చేస్తూ సరైన సమయానికి తూకం పెట్టడం లేదంటూ అధికారుల ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపి కేంద్రంలో జరుగుతున్నా మోసలపై ఐకేపీ సిబ్బందిపై షాకాజ్ నోటుసులు జారీచేస్తూ,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఆర్డీఓ పీడీ జ్యోతి అన్నారు

# రెక్కాడితే డొక్కాడనోళ్ళం

## ఈ ఖరీదైన చదువు"కొనలేం"

- ప్రాథమిక విద్యకే లక్షలాది ఫీజులు
- ప్రైవేట్ బడుల్లో నామమాత్రపు సౌకర్యాలు
- ఫీజులు తగ్గించాలంటు తల్లిదండ్రుల వేడుకోలు
- చేష్టలుడిగి చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- ప్రైవేట్ దోపిడీపై చర్యలకు వెనకాడుతున్న పాలకులు

ఒక పేద వాడు నెల అంతా కష్టపడి గొడ్డు చాకిరి చేస్తే పట్టుమని 10000 దాటని సంపాదనతో ఇటు ఇల్లు గడపడమా? అటు పిల్లలను చదివించడమా అని నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఒకనాడు 300 పెడితే ఇంటికి సరిపడా నెల గాసమంతా వచ్చేది, కానీ నేడు పెరిగిన ధరల వల్ల నెల అంతా కష్టపడి సంపాదించిన జీతంలో సగానికి పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వాలు సర్కారు విద్యను నిర్లక్ష్యం చేయడంతో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారైంది. ప్రాథమిక విద్యకి లక్షలాది రూపాయల ఫీజులను తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తుండడం నేడు తెలుగు రాష్ట్రాల్లో కనబడుతోంది. ఒక పూట ఉపవాసం ఉన్నా పర్వాలేదు కానీ, తమ పిల్లలను ప్రయోజకులను చేయాలనే ఆకాంక్షలతో తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రైవేట్ బడులకే పంపిస్తున్నారు. దీన్నే ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు కనీస తరగతి గదులు, మరుగుదొడ్లు, ఆట స్థలాలు ఇలా కనీస సౌకర్యాలు కల్పించకుండా, అర్హత గల స్టాఫ్ ను నియమించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అక్కడక్కడ తల్లిదండ్రులు నిలదీస్తున్నప్పటికీ వారిని తేలికగా తీసుకుంటూ వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకుంటున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు అక్కడక్కడ వీరి అనారోగ్యకర పోకడలకు అడ్డు కళ్లెం వేయడానికి ప్రయత్నాలు చేస్తున్న వారినీ మచ్చిక చేసుకుని వారి అక్రమ సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడక్కడ కొన్ని విద్యార్థి, ప్రజా సంఘాలు సైతం ప్రైవేట్ యాజమాన్యాలపై రాజీలేని ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. ఇలా గట్టిగా ఉద్యమస్తున్న ప్రాంతాల్లో, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు దాసోహం అంటున్నారు. దీంతో అక్రమార్కులపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులే చేష్టలుగి అస్త్ర సన్యాసం చేస్తే మా గోడు చెప్పుకునేది ఎవరికని తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేద తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడి బహిరంగ రహస్యమే అని చెప్పవచ్చు. ఈ బహిరంగ దోపిడికి ప్రతిఫలంగా, ప్రతి ఏటా వందల కోట్ల రూపాయలు వారి జేబులు నింపుకుంటున్నారని చెప్పవచ్చు. ఈ తతంగమంతా అధికారంలో ఉన్న అన్ని ప్రభుత్వాలకు తెలిసినప్పటికీ , ప్రభుత్వాలు సైతం వారిని ఏమి చేయలేక చేష్టలుడిగి చూస్తుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా, వారికి చిత్తం వచ్చినట్లుగా ఫీజుల పట్టికలను తయారు చేయించుకోకుండా, ప్రభుత్వ అధికారులతో ఒక కమిటీని వేసి ఫీజులను నిర్వహించాలని రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# చాదర్ ఘాట్ పీఎస్ పరిధిలో భారీ చోరీ

**హైదరాబాద్** నగరంలోని చాదర్ ఘాట్ పోలీసుల పరిధిలో భారీ చోరీ జరిగింది. వ్యాపారి ఫహిముద్దీన్ ఇంట్లో చోరీ 75 తులాల బంగారు నగలు .రూ.2.50 లక్షల నగదు చోరీ అయ్యాయి. బాధితుడి భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఫహిముద్దీన్ శుక్రవారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులను ఉంచి ఆసుపత్రికి వెళ్లాడు. ఆ సమయంలో ఆగంతకులు ఇంటి వెనుక నుంచి లోనికి ప్రవేశించారు.

ఫహిముద్దీన్ తల్లిదండ్రులు నిద్రిస్తున్న గదికి బయట నుంచి గొళ్లెంపెట్టారు. దర్జాగా ఇంట్లోకి ప్రవేశించి రాత్రి చాలా సేపు తిష్ట వేసారు నిందితులు. ఫ్రిడ్జ్ లో పండ్లు తిని బీరువాలో బంగారం.నగదు.ఇతర వస్తువులు చోరీ చేసారు. చోరీ అనంతరం నగలు నగదుతో ఉడాయించారు. తెల్లవారు జామున ఆసుపత్రి నుంచి ఇంటి వచ్చిన ఫహిముద్దీన్, దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేసాడు.



## అఫీషియల్.. చిరు - అనిల్ రావిపూడి సినిమాలో

# హీరోయిన్‌గా నయనతార

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. గత ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతుంది. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియోను పంచుకుంది చిత్రబృందం. హలో మాస్టర్ కెమెరా కొంచెం రైట్ టర్న్ ఇచ్చుకొండి. సంక్రాంతికి రఫ్పాడించేద్దాం అంటూ వీడియోను విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో చిరంజీవి నయనతారతో పాటు, క్యాథరీన్ థెరిసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

## రక్తం పంచుకు పుట్టిన వాళ్లే నా పతనాన్ని కోరుతున్నారు



గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలపై నిత్యం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. ఆస్తి గొడవలు అని కొందరు అంటుంటే, లేదు లేదు ఇతర విషయాలలో గొడవలు అని అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని 2 వేల థియేటర్లలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా.. ఓ పాడ్ కాస్ట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ.. ముందుగా ప్రభాస్‌తో తనకి ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు. ప్రభాస్ నేను చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతనిది. ఎవరి గురించి పట్టించుకోడు. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు అని మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ఇక 15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు అని అడిగాడు ప్రభాస్.

## సీతారామం నటి కారులో దొంగతనం..

## విలువైన నగలు అపహరణ



ఈ మధ్య దొంగలు యదేచ్ఛగా దొంగతనాలకి పాల్పడుతున్నారు. ఎంత జాగ్రత్త వహించిన వస్తువులు అపహరణకి గురి అవుతున్నాయి. ఈ క్రమంలో నటి రుక్మిణి విజయ్ కుమార్ కారులో వజ్రపు ఉంగరాలు సహా 23 లక్షల విలువైన వస్తువులు దొంగిలించబడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా, కప్పన్ పార్క్ పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. బెంగళూరులో టాక్సీ డ్రైవర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ మస్తాన్ దొంగతనం చేసినట్టు తేలగా, దొంగిలించబడ్డ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే మే 11న ఉదయం రుక్మిణి వాకింగ్ కి వెళ్ళినప్పుడు చిన్నస్వామి మైదానం 18వ గేట్ దగ్గర తన కారుని పార్క్ చేసి లోపలికి వెళ్లింది. అప్పుడు కారులో ఖరీదైన హ్యాండ్ బ్యాగ్, పర్స్, రెండు వజ్రపు ఉంగరాలు, రోలెక్స్ వాచ్ లాంటి విలువైన వస్తువులు ఉన్నాయట. అయితే ఆమె కారు పార్క్ చేశాక హడావిడిగా లాక్ వేయకుండానే వెళ్లింది. ఇక దీనిని అవకాశంగా తీసుకున్న టాక్సీ డ్రైవర్ మస్తాన్ కారులోని వస్తువులను దొంగిలించాడు. దాంతో రుక్మిణి కప్పన్ పార్క్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలతో నిందితుడిని అరెస్ట్ చేసి దాదాపు 23 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఞఅరెస్ట్ అయిన నిందితుడిని కస్టడీకి పంపి దర్యాప్తు చేస్తున్నారు. ఇక పబ్లిక్ ప్లేస్ లలో జాగ్రత్తగా ఉండాలని, విలువైన వస్తువులను ఇంట్లోనే భద్రంగా ఉంచుకోవాలని రుక్మిణికి పలు జాగ్రత్తలు చెబుతున్నారు. రుక్మిణికి తిరిగి 1.5 లక్షల విలువైన బ్రాండెడ్ హ్యాండ్ బ్యాగ్, 75,000 విలువైన డిజైనర్ పర్స్, 10 లక్షల విలువైన డైమండ్ రింగ్, 9 లక్షల విలువైన రోలెక్స్ వాచ్, 3 లక్షల విలువైన మరో డైమండ్ రింగ్ పోలీసులు అందించారు. అందుకు రుక్మిణి వారికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఇక రుక్మిణి విషయానికి వస్తే ఆమె కన్నడ సినిమా 'బజరంగి' లో కృష్ణ పాత్రతో మంచి పేరు తెచ్చుకుంది. నృత్యకారిణి అయిన ఆమె కన్నడతో పాటు, తమిళం,తెలుగు, హిందీ సినిమాల్లో కూడా పలు సినిమాలు చేసింది. తెలుగులో సూపర్ హిట్ మూవీ సీతారామం చిత్రంలో కీలక పాత్రలో నటించింది.

## స్కూల్ రోజులు

# గుర్తుకొచ్చాయి!

'నిర్మాతలు వరుసగా ఎందుకు సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే వారి లక్ష్యం. ఈ సినిమా షూటింగ్ టైంలో నాకు స్కూల్ రోజుల్లోని వేసవి సెలవులు గుర్తుకొచ్చాయి. మాకు ఎలాగైనా సినిమా చూపించాలని అమ్మ తపన పడేది. థియేటర్‌లో సినిమా చూస్తూ అన్నయ్యతో గొడవపడటం, సినిమా గురించి అదే పనిగా చర్చించుకోవడం ఇలాంటి జ్ఞాపకాలను ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతోనే నిర్మాణ సంస్థను స్థాపించాను' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఆమె నిర్మాతగా మారి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ హారర్ కామెడీ మూవీకి ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు.

శుక్రవారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ పై విధంగా స్పందించింది. నిర్మాతగా మారిన తర్వాత సినిమాను చూసే దృష్టికోణం మారిందని, నటిగా ఉన్నప్పుడు సినిమా రివ్యూల్లో తనకు సంబంధించిన విషయాలను ముందుగా చదివేదాన్నని, ఇప్పుడు అందరి గురించి ఆలోచిస్తున్నానని సమంత తెలిపింది. ఈ సినిమా నిర్మాణం విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో సపోర్ట్ చేసిందని, టీమ్ అందరి కృషి వల్లే ఇంతటి విజయం సాధ్యమైందని సమంత ఆనందం వ్యక్తం చేసింది.



## 'అనగనగా ..' (ఈటీవీ విన్) మూవీ రివ్యూ!



ఈటీవీ విన్ నుంచి అప్పుడప్పుడు కొన్ని సందేశాత్మక చిత్రాలు పలకరిస్తూనే ఉన్నాయి. ఆ వరుసలో తాజాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన సినిమానే 'అనగనగా .. '. సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ నెల 15వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథమేమిటనేది ఇప్పుడు చూద్దాం. కథ: అది ఓ ఇంటర్నేషనల్ స్కూల్ .. రాజా రెడ్డి (అవసరాల) ఆ స్కూల్ కి చైర్మన్ గా వ్యవహరిస్తూ ఉంటాడు. ఆ స్కూల్ కి ప్రిన్సిపాల్ గా భాగ్యలక్ష్మి (కాజల్ చౌదరి) ఉంటుంది. ఆమె భర్తనే వ్యాస్ (సుమంత్). వారి సంతానమే రామ్ (విహర్ష్). భాగ్యలక్ష్మి తో పాటు అదే స్కూల్లో 'వ్యాస్' పనిచేస్తూ ఉంటాడు. అతను పర్సనాలిటీ డెవలప్ మెంట్ టీచర్. పిల్లలకు పాఠాలను కథలుగా చెప్పడం వలన బలంగా గుర్తుంటుందని నమ్మే వ్యక్తి అతను. పిల్లలను ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురి చేయవద్దనేది అతని అభిప్రాయం. పిల్లలు అతనిని ఇష్టపడుతూ ఉంటారు. కానీ మిగతా స్టాఫ్ తో పాటు చైర్మన్ కూడా వ్యాస్ పద్ధతి పట్ల అసహనంతో ఉంటాడు. తన స్కూల్ పేరు ప్రతిష్ఠలు తనకి ముఖ్యమనీ, అది దెబ్బతినకుండా చూసుకోమని భాగ్యలక్ష్మికి చైర్మన్ క్లాస్ తీసుకుంటూ ఉంటాడు. దాంతో పద్ధతి మార్చుకోమని భాగ్యలక్ష్మి తరచూ వ్యాస్ తో చెబుతూ ఉంటుంది. అతని కారణంగా రామ్ కూడా చదువులో వెనుక బడుతున్నాడని చిరాకు పడుతూ ఉంటుంది.కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలు తనని అర్థం చేసుకోవడం లేదు. ఫలితంగా తాను ఎన్నో స్కూల్స్ మారవలసి వచ్చింది. ఇప్పుడు ఈ స్కూల్లో ఉద్యోగం కూడా ఓడిపోవడానికి సిద్ధంగా ఉందనే విషయం వ్యాస్ కి అర్థమవుతుంది. దాంతో తన ఉద్యోగానికి వ్యాస్ రాజీనామా చేస్తాడు. ఆ తరువాత అతను ఏం చేస్తాడు? అతను తీసుకున్న నిర్ణయం రామ్ పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? వ్యాస్ జీవితం ఎలాంటి మలుపు తిరుగుతుంది? అనేది కథ. విశ్లేషణ: ఒకప్పుడు పిల్లలు స్కూల్లో చదువుకోవడమే కాదు .. ఆడుకున్నారు కూడా. ఇప్పటి స్కూల్స్ లో విశాలమైన గ్రౌండ్స్ తో పాటు

## హే తారక్.. ఆ రోజున ఏం

# జరగబోతుందో తెలుసా?..



దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో 'వార్ 2' ఒకటి. యష్‌రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న ఈ అడ్వెంచరస్ థ్రిల్లర్‌లో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఈ నెల 20న తారక్ పుట్టిన రోజు సందర్భంగా 'వార్2'కు సంబంధించిన అప్‌డేట్‌ని హీరో హృతిక్ రోషన్ తన ఎక్స్(ట్విటర్) ద్వారా అందించారు. 'హే తారక్.. ఈ ఏడాది మే 20న ఏ అప్‌డేట్ రాబోతుందో? అసలు ఏం జరగబోతుందో నీకు తెలుసా?.. నువ్వు అస్సలు ఊహించలేవ్.. మీరంతా సిద్ధంగా ఉండండి..' అంటూ హృతిక్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. ఎన్టీఆర్ పుట్టినరోజైన ఈనెల 20న ఈ సినిమా గ్లింప్సో, లేక ట్రైలరో ఏదో ఒకటి విడుదల చేయనున్నట్టు హృతిక్ చెప్పకనే చెప్పారు. దాంతో మే 20 కోసం తారక్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా

# అక్కెనపల్లి ఉపేందర్ జన్మదిన వేడుకలు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కెనపల్లి ఉపేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి వారి మిత్రబృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచి,నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ, బోయినిపల్లి మండలాభివృద్ధికి పాటుపడడంలో వారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ నంది కమాన్ పెట్రోల్ బంక్ దగ్గర ఎక్సెల్ బండి పై కోనరావుపేట మండలం, కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి (45) అనే వ్యక్తి శనివారం రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందాడు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

# సార్వత్రిక సమ్మె జులై 9కి వాయిదా

**- సిఐటియు మేడ్చల్ మండల కన్వీనర్ ఎంపీ నరేష్ వెల్లడి**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మే20న జరగాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా పడిందని సీఐటీయూ మేడ్చల్ మండల కన్వీనర్ ఎంపీ. నరేష్ తెలిపారు. దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని న్యూఢిల్లీలో గురువారం జరిగిన కేంద్ర కార్మిక సంఘాల నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులను బలిగొన్న దారుణ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దాడి అనంతరం దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మే 20న జరగాల్సిన సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, జమ్మూ కాశ్మీర్తో పాటు దేశవ్యాప్తంగా శ్రామిక ప్రజలు సమిష్టిగా స్పందించాలని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శ్రామికుల ఐక్యతను ప్రతిబింబించేలా జూలై 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దేశంలో నెలకొన్న సంక్షోభ సమయంలో కూడ కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్ల అమలును బలవంతంగా కొనసాగిస్తున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉందని వారు విమర్శించారు. ఇది కార్మికులు, రైతులు, సాధారణ ప్రజల హక్కులకు వ్యతిరేకంగా ఉందన్నారు. జూలై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి కార్మికులు, పరిశ్రమల యజమానులు, బాధ్యతాయుత అధికారులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో సమ్మె ఉద్దేశ్యం, లక్ష్యాలపై చైతన్యం పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి

**- 17, 18 వార్డు ప్రజల అభ్యర్థన**

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణం 17, 18 వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. గత కొద్ది రోజులుగా మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అసలే ఎండాకాలం దీనికి తోడు సకాలంలో మంచి నీటి సమస్య ఎదురు కావడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ విషయం లైన్ మెన్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ట్యాప్ ల ద్వారా మిషన్ భగీరథ నీరు వచ్చేదని గత కొద్ది రోజుల నుండి రావడంలేదని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ చొరువచూపి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 17 18 వార్డు ప్రజలు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో సెక్యూరిటీ సిబ్బందితో భద్రత తనిఖీ జాగ్రత్తలు



**శ్రీకాళహస్తి (ప్రజా న్యూస్ )** శ్రీకాళహస్తి దేవస్థానం బ్రహ్మగుడి పక్కన సెక్యూరిటీ సిబ్బందితో మీటింగ్ కండెక్ట్ చేయడం జరిగినది ఇందులో భాగంగా గుడి యొక్క భద్రత తనిఖీ అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు చర్యలు మరియు వారి యొక్క విధుల్లో పాటించవలసిన నియమాలు గురించి వారందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ డి.ఎస్.పి పోలీస్ ఆఫీసర్ అయిన కె నరసింహమూర్తి పాల్గొనడం జరిగినది సి ఐ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని

# దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీకాళహస్తి (ప్రజా న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి జి. సతీష్ రెడ్డి భారత రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు మాజీ చైర్మన్, డీ.ఆర్.డీ.ఓ.కార్యదర్శి రక్షణ పరిశోధన,అభివృద్ధి విభాగం.చైర్మన్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో తిరంగా ర్యాలీ



**శ్రీకాళహస్తి(ప్రజా న్యూస్)** శ్రీకాళహస్తి పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగిన విజయోత్సవ తిరంగా ర్యాలీ శ్రీకాళహస్తిలో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్లకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రద్ధాంజలి ఘటించారు. మన జాతీయ పతాకానికి గౌరవం,ఆపరేషన్ సింధూరం విజయవంతం, మన వీర జవాన్లకు సంఘీభావం, దేశ రక్షణలో ప్రజల భాగస్వామ్యం చిహ్నంగా వాడవాడలా విజయోత్సవ తిరంగా ర్యాలీలను కోలాహలంగా నిర్వహించారు. అందులో భాగంగానే బెరివారి మండపం కూడలి నుండి నాలుగు మాడా వీధుల గుండా త్రివిధ దళాల సైనికుల పరాక్రమాన్ని కీర్తిస్తూ భారీగా సాగిన తిరంగా విజయోత్సవ ర్యాలీ. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడు అని చెప్పుకోవడానికి గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మరియు బీజేపీ నేత కోలా ఆనంద్ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు సైనికుల నైపుణ్యాన్ని, దేశ సేవకుడిగా అహర్నిశలు కృషిచేసిన గౌ నరేంద్ర మోదీ గారి సేవలను కొనియాడారు. కూటమి నాయకులు ర్యాలీలో దారి పొడవునా వందేమాతరం, భారత్ మాతాకీ జై అని నినదిస్తూ జాతీయ జెండాలను చేతపట్టి ముందుకు సాగిన తిరంగా ర్యాలీ చూపరులకు కోలాహలంగా హోరెత్తించారు. తిరంగా ర్యాలీలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, సామంచి శ్రీనివాసులు, డాలర్ దివాకర్ రెడ్డి, చంద్రప్ప పాల్గొని దేశానికి శ్రేయస్సుకరంగా రక్షణ కవచంగా నిలిచిన సైనికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలు భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం, జనసేనా పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు ఆర్సెస్ విశ్వహిందూ పరిషత్తు తెలుగు యువత, జనసైనికులు పట్టణ ప్రముఖులు వాణిజ్య వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో

# భారత శక్తి ప్రపంచానికి చాటింది

**- జిల్లా ఐఎంఏ ఆధ్వర్యంలో వేములవాడలో ఘనంగా తిరంగా ర్యాలీ**




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** భారత రక్షణ శక్తిని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా ముగియడంతో దేశవ్యాప్తంగా దేశభక్తి పరవశం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) ఆధ్వర్యంలో ఘనంగా “తిరంగా ర్యాలీ” నిర్వహించారు. స్థానిక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా దేవాలయ వీధి మార్గాల్లో సాగి, రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు ముగిసింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, నర్సులు, లయన్స్ క్లబ్ సభ్యులు, న్యాయవాదులు, అవోపా, సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చేతుల్లో జాతీయ పతాకాలు లలాటాన్ని తాకుతుండగా, “వందే మాతరం”..“జైహింద్”నినాదాలతో వాతావరణం దేశభక్తి స్ఫూర్తితో మార్మోగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యులు మాట్లాడుతూ “భారత సైన్యం చూపించిన సాహసం, సమర్థత దేశాన్ని గర్వపడేలా చేసింది. దీనిని అభినందిస్తూ ఈ ర్యాలీని నిర్వహించాం” అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత జాతి ఖ్యాతి ప్రపంచాన్ని చాటిందని వారు అభిలాషించారు. దీంతో దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు వందనం చెప్పే కార్యక్రమంగా ఈ ర్యాలీ నిలిచింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అభినయ్, ఐఎంఎస్ సెక్రటరీ డాక్టర్ పద్మలత,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోగ్సి చైర్మన్ సీనియర్ వైద్యులు డాక్టర్ మనోహర్,డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ సంతోషారి, డాక్టర్ సంధ్య, డాక్టర్ తిరుపతి డాక్టర్ ప్రదీప్ డాక్టర్ సింధు,డాక్టర్ మహేందర్, డాక్టర్ వర్షా రెడ్డి డాక్టర్ రాజేందర్, డాక్టర్ కీర్తి ప్రియ,డాక్టర్ సంధ్య,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కటుకం శ్రీనివాస్, శ్రీనివాస్ ఆవోప ప్రెసిడెంట్ మహేష్,అడ్వకేట్, సభ్యులు కిషోర్, బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కటకం జనార్ధన్,నిమ్మశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుకుల ఇంట్లో కనుల పండుగ:మల్లారెడ్డి



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో భీష్ముడు లాంటి వారు కనుకుల జనార్ధన్ రెడ్డి. ఆయనదరాజకీయ ప్రస్థానం ఐదు దశాబ్దాల క్రితమే మొదలైంది. సేవాదళ్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధ్యక్షుడుగా సేవలందించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తి. అసలు విషయానికి వస్తే 2005 నుంచి 2008 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా సేవలు అందిస్తున్న సమయంలో పార్టీలో కనుకుల సేవలు మరువలేనివి, అందుకు సిఎం రాజశేఖరరెడ్డి కనుకుల జనార్ధన్ రెడ్డికి “ఎమ్మెల్సీ పదవి”కట్టబెట్టిన విషయం అందరికి తెలిసిందే!ఇలా ఒకటి కాదు రెండు కాదు ఆయన పార్టీకి చేసిన సేవలు అదుర్స్. ప్రస్తుతం ఆయన వయస్సు “83”సంవత్సరాలని సమాచారం. అలాగే స్వయానా చామకూర మల్లారెడ్డి ఆయనకు బావమరిది. మాజీ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సోదరి నాగమణి. నిన్న “అక్కా బావ”అరవై ఒకటవ “ పెళ్లి రోజు సందర్భంగా చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో దంపతులు ఇద్దరూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కనుకుల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మే17 నా పెళ్లి రోజు,కానీ సొంత బావమరిది నేతృత్వంలో కుటుంబ సభ్యులు ఈ వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ,ఆయన సతీమణి కల్పనా,కనుకుల తిరుపతి రెడ్డి, శ్రీ లక్ష్మీ,పద్మా రెడ్డి, సుభాషిణి, శైలజా రెడ్డి, నీరజా రెడ్డిపాల్గొన్నారు.

## అక్షర వాగ్దేవిలో మెరిసిన విద్య కుసుమాలు




**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ వ్యవస్థాపకులు,వైస్ చైర్మన్ పి.ఎల్ శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయురాలు వనజా, తల్లిదండ్రులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది హాజరయ్యారు. ప్రిన్సిపాల్ వనజా మాట్లాడుతూ “విద్యార్థుల కఠోర దీక్ష పట్టుదలతో అహర్నిశలు శ్రమించిన ఫలితమే అద్భుత ఫలితాలు సాధించిండం జరిగింది. అలాగే పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారం వలన ఈ విజయాలు సాధ్యమయ్యాయి” అని ఆమె తెలిపారు. అలాగే పాఠశాల వైస్ చైర్మన్ పి.ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ,“మన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. వారిలో నాయకత్వ లక్షణాలు పెరగాలి, నేటి పిల్లలు రేపటి భావి భారతదేశానికి నాయకులుగా ఎదగాలి” అని ఆయన ఆకాంక్షించారు. ఇంకా గర్వించదగిన విషయం ఏమిటంటే – అనేకమంది విద్యార్థులు సబ్జెక్ట్ వారీగా 100/100 మార్కులు సాధించగా,స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థి ప్రణవ్ స్కూల్ టాపర్‌గా నిలిచారు. 91% పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ు ఉమాంగ్ జైన్, సాకేత్ రామ్,ఫలక్ సుషీల్, జాన్వి,సమన్విత,కృష్ణ సేథియా,సమ్యక్ బొహ్రా ఇలా అత్యధిక మార్కులతో ముందంజలో నిలిచారు. విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. స్కూల్ యాజమాన్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తంబడి సుధాకర్‌కు పలువురి అభినందనలు




**నాచారం(ప్రశ్న న్యూస్)** షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఉప్పల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నాచారం కు చెందిన తంబడి సుధాకర్ నియమితులైన సందర్భంగా దళిత సంఘాల జేఏసీ, బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సుధాకర్ ను ఘనంగా సన్మానించారు. సుధాకర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లా రాధాకృష్ణ, రాంబాబు, కొరపాక అంజి, కరాటే శ్రీరామ్, బొడ్డు శివ, రాజా బాబు, గడ్డం శ్రీను, మధు, విజయ్ పాల్గొన్నారు

# పద్మా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఈటెల



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం డివిజన్ లో బీజేపీ సీనియర్ నాయకులు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అంపాల పద్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పద్మా రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, భూపతి యాదవ్, అంజి మాదిగ, ఉదయ్ కిరణ్ రెడ్డి, రవికాంత్,ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, దయ గౌడ్, కిరణ్ కుమార్, సాయి గౌడ్, ప్రవీణ్ కుమార్, శ్రీమూర్తి నాగరాజు, కృష్ణా గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

# భారత్ దోస్తీ వ్యూహం

## - దాయాది తోక కత్తిరించేందుకే



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్లతో భారత్ దౌత్యపరమైన చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. దాదాపు 25 ఏళ్ల తర్వాత భారత విదేశాంగ మంత్రి తాలిబన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంతో పాటు ఉగ్రవాదానికి తాము వ్యతిరేకమనే సందేశాన్ని అఫ్గాన్ ఇచ్చింది. ఒకవైపు పాకిస్థాన్‌తో ఉగ్ర ముప్పు నెలకొన్న వేళ అఫ్గానిస్థాన్‌తో భారత్ దోస్తీ మేలు చేకూరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

### - దౌత్య నీతి

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. పాకిస్థాన్ నుంచి ఉగ్రముప్పును కట్టడి చేసేందుకు అన్ని విధాలా యత్నిస్తోంది. ఈ క్రమంలోనే అఫ్గానిస్థాన్‌తో భారత్ దౌత్యపరమైన చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతపరమైన ముప్పు, ప్రాంతీయ ప్రభావం, ఉగ్రవాద సమస్యను పరిష్కరించడానికి అఫ్గాన్‌తో భారత్ చర్చలు జరిపింది. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తో ఇంతకు ముందు మంచి సంబంధాలు ఉన్నప్పటికీ ఇటీవల క్షీణించాయి. ఈ క్రమంలోనే అఫ్గాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను భారత్ బలోపేతం చేసుకోవాలని యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తాలిబన్లు భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు ఆతిథ్యం ఇవ్వడం లేదని, శిక్షణ కూడా ఇవ్వడం లేదని పలువురు నిపుణులు పేర్కొన్నారు. భారత్‌కు మధ్య ఆసియాకు మధ్య అఫ్గానిస్థాన్ ఓ వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మరోవైపు అఫ్గానిస్తాన్‌లో చైనా తన ఉనికిని పెంచుకుందని, మైనింగ్ హక్కులను పొందిందని చెప్పారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉండే చైనాకు ఎక్కువ ప్రాముఖ్యత దక్కకుండా భారత్ జాగ్రత్త వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు

### - పాక్కు దుష్ట శక్తుల అండ

చైనా, తుర్కియే, అజర్‌బైజన్ వంటి దేశాలతో పాటు కొన్ని పశ్చి దేశాలు పాకిస్థాన్‌కు మద్దతిస్తున్నాయని నిపుణులు పేర్కొన్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో అందరికీ ఇది స్పష్టంగా కనిపించిందని చెప్పారు. ఈ క్రమంలో అఫ్గానిస్థాన్‌తో పాటు బలూచిస్థాన్, ఇతర సంస్థలను భారత్ బలోపేతం చేస్తే పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సమస్యల్ని ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

### - దోస్తీ కుదిరేనా!

అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో, భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈ విషయాన్ని జైశంకర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై చర్చలు జరిపినట్లు ఎక్స్‌లో రాసుకొచ్చారు. మరోవైపు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడం, వాణిజ్యాన్ని ప్రోత్సహించడంపై చర్చల్లో దృష్టి సారించినట్లు అఫ్గాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పేర్కొంది. తమ దేశ వ్యాపారవేత్తలు, రోగులకు వీసాల జారీని క్రమబద్ధీకరించాలని భారత్‌ను కోరినట్టు తెలిపింది. భారత్‌లోని అఫ్గాన్ ఖైదీలను విడుదల చేసి స్వదేశానికి తిరిగి పంపించాలని ముత్తాఖీ జైశంకర్‌ను కోరారని వెల్లడించింది. 1999లో కాందహార్ హైజాక్ సమయంలో అఫ్గాన్ విదేశాంగ మంత్రితో భారత విదేశాంగ మంత్రి చివరగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడింది. తాలిబన్ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాల ఉనికిపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

### - ఉగ్రదాడులను ఖండించిన తాలిబన్స్

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది.

తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు భారత్ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది.

# ఢిల్లీలో ప్రధానిని కలిసిన నారా లోకేష్

- ఇటీవల అమరావతి వచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీ వచ్చి నన్ను ఎందుకు కలవడంలేదు అంటూ లోకేశ్ పై చిరుకోపం
- శనివారం కుటుంబ సమేతంగా వెళ్లి మోదీని కలిసిన లోకేశ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణంపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టింది. అందుబాటులో ఉన్న అన్ని వనరులనూ వినియోగించుకుంటోంది. మొన్నటికి మొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా అమరావతికి వచ్చిన విషయం తెలిసిందే. రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు 60,000 కోట్ల రూపాయల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. కొన్నింటిని ప్రారంభించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి దీన్ని శుభసంకేతంగా అభివర్ణించారాయన అప్పట్లో. ఇప్పుడు మరోసారి ఏపీ గడప తొక్కబోతోన్నారు ప్రధాని మోదీ. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21వ తేదీన విశాఖపట్నానికి రానున్నారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 సంవత్సరాలు పూర్తి కానున్నాయి. యోగా ఫర్ వన్ ఎర్త్.. వన్ హెల్త్ అనే కాన్సెప్ట్ కింద దీన్ని నిర్వహించనుంది. యోగా దినోత్సవాన్ని చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ప్రత్యేకంగా నిర్వాహక కమిటీనీ ఏర్పాటు చేసింది హోమ్, ఆరోగ్యం, టూరిజం, సాంఘిక సంక్షేమం, మానవ వనరుల శాఖ మంత్రులతో ఈ కమిటీ ఏర్పాటైంది. అలాగే- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు ఈ కమిటీకి సమన్వయకుడిగా వ్యవహరిస్తారు. ప్రధాని మోదీ రాక, ఇతర ఏర్పాట్లన్నింటినీ ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామాల మధ్య ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. భార్య బ్రాహ్మణి, తనయుడు దేవాన్ష్ తో కలిసి నంబర్ 7, లోక్ కల్యాణ్ మార్గ్ నివాసానికి వెళ్లారు. మర్యాదపూరకంగా కలుసుకున్నారు. యువగళం పేరుతో గతంలో నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర పుస్తకాన్ని మోదీ ఆవిష్కరించారు. లోకేష్ పాదయాత్రను ప్రశంసించారు. బ్రాహ్మణి, దేవాన్ష్‌కు ఆశీస్సులు అందించారు. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ప్రారంభించినందుకు మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు నారా లోకేష్. రాష్ట్రావృద్ధికి నిరంతరం సహకరిస్తోన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ కోసం మోదీ మార్గదర్శకత్వంలో తామందరం పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. మోదీ దార్శనికత, ఏపీ పురోగమనానికి ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ నాయకత్వంలో భారత్ సమగ్రాభివృద్ధి సాధిస్తోందని, అందులో ఏపీ భాగస్వామ్యం అయిందని అన్నారు.

# హరితం మనిషికి ఆయుష్షు పచ్చదనం సమాజ సంపదా





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** పర్యావరణ పరిరక్షణకు నేడు పెద్దపీట వేస్తున్నారు. సమతుల్యమైన పర్యావరణంతోనే మానవ మనుగడ సాధ్యమని శాస్త్రవేత్తలు చెబుతుంటే, తరిగిపోతున్న అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అవసరం ఉందని తేల్చి చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం కోటి మొక్కలను నాటాలని ప్రభుత్వం నిర్ణయించి, హరితహారం పేరుతో కోట్లాది మొక్కలను నాటి తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచి పోషించింది. సకాలంలో వర్షాలు కురవాలన్న పంటలు పండాలన్న ప్రకృతిలో పచ్చదనం ముఖ్యమని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారత దేశంలో పర్యావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మీద బాధ్యత ఉందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హరితహారం 2015 జూలై 3 తారీఖున మొయినాబాద్ చిలుకూరి బాలాజీ దేవాలయంలో అధికారికంగా కారిక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం పచ్చగా ఉండాలనే ఉద్దేశంతో 33 శాతం మొక్కలు నాటి పచ్చదనం కనిపించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని మొదలుపెట్టారు. మొత్తం రాష్ట్రంలో 2016 నాటికి "46"కోట్ల మొక్కలు నాటి రికార్డు సృష్టించారు బీఆర్ఎస్ నేతలు, అధికారులు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో మొత్తం "230"కోట్లు మొక్కలను నాటి లక్ష్యం పెట్టుకొని ,2021 వరకు "217" కోట్ల మొక్కలు నాటడం జరిగింది. దీని కోసం "5230" నిధులు ఖర్చు అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారులు రోడ్డుకి ఇరువైపులా ఉన్న భారీ చెట్లను తొలగించకుండా, వాటిని పక్కనే ఉన్న "సీ ల్యాండ్"కి చెందిన ఉద్యానవనంలో నాటి భావితరాలకు వారసత్వంగా అప్పజెప్పారు. బోర్డులో హెల్త్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆకుల మహేందర్ సిబ్బంది సహాయంతో అద్భుతమైన ఆలోచనతో నిన్న భారీ మర్రి వృక్షాన్ని జెబిఎస్ బస్ స్టాండ్ పక్కన ఖాళీస్థలంలో నాటారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన హెల్త్ విభాగంలో శానిటేషన్ అధికారులకు సిబ్బందికి చెట్లను చిన్న చూపు చూడకుండా వాటిని కాపాడుకుంటే సమాజంలో, పర్యావరణంలో మార్పులు చేర్పులు చోటు చేసుకోవన్నారు. వీలైనంత వరకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆలోచిస్తే సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఏదేమైనా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆలోచనతో మమేకమై, కేంద్రం సూచనలతో హరితహారం కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తూ, భారీ వృక్షాలు కాపాడుకుంటున్నారు బోర్డు అధికారులు. అందుకే జిహెచ్ఎంసిలో నివసిస్తున్న ప్రజలు బోర్డు పరిధిలో స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటేకంటోన్మెంట్ బోర్డు పరిధిలో పచ్చదనం పరిశుభ్రత పై ఎక్కువగా దృష్టి సారిస్తారు అధికారులు. అందుకనే కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నప్పటికి నిర్మాణాలు బోర్డు పరిధిలో చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ హెల్త్ విభాగానికి చెందిన శానిటేషన్ ఇన్స్పెక్టర్ పుష్పేందర్, సిబ్బంది పాల్గొన్నారు.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588